# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 44 పేజీలు : 08, వెల రూ. 5రూ/ సోమవారం - 10 - ఫిబ్రవరి- 2025


## ఢిల్లీలో బీజేపీ గెలుపుపై డీకే అరుణ ఏమన్నారంటే..




- దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయిందని
- రైతు తు భరోసా అమలులో ప్రభుత్వం విఫలమయ్యిందని డీకే అరుణ తీవ్ర స్థాయిలో విమర్శలు

మహబూబ్‌నగర్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివృద్ధి నమూనాను నమ్మి ఢిల్లీ లో ప్రజలు బీజేపీ ని గెలిపించారని, మాజీ సీఎం కేజ్రీవాల్ అవినీతిని ప్రజలు ఎండగెట్టారని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు.

## బీసీ జనాభా తగ్గించి చూపడంపై
# రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేటీఆర్ సమావేశం

అనంతరం ప్రెస్ మీట్

బీసీల జనాభాను ఐదున్నర శాతం తగ్గించి చూపించారని విమర్శలు

బీసీ జనాభా గణనపై రీ సర్వే చేపట్టాలని డిమాండ



హైదరాబాద్ : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్ లో తమ పార్టీలోని బీసీ నేతలతో సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇటీవల తీసుకువచ్చిన కులగణన సర్వే నివేదికలో బీసీ జనాభాను ఐదున్నర శాతం తగ్గించి చూపించారని ఆరోపించారు. దాదాపు 22 లక్షల మందిని లేనట్టుగా చూపించారని మండిపడ్డారు. బీసీ జనాభాను తగ్గించి చూపడంపై సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కులగణన పూర్తిగా తప్పుల తడక అని, అశాస్త్రీయం అని విమర్శించారు. కులగణన చిత్తు కాగితంతో సమానమని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్సీ తగలబెట్టాడని వెల్లడించారు. బీసీ జనాభాపై రీ సర్వే చేసి లెక్కలు తేల్చాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కులగణనలో కేసీఆర్, కేటీఆర్ పాల్గొనలేదని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.


## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో
# త్వరలో బీసీ సభ



- కుల గణన మళ్లీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ అభిప్రాయపడుతోందని తెలిపారు.
- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తాము డిమాండ్
- ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటల మనీషా? లేక మోసపు మనీషా అంటూ హరీష్ రావు సందేహం వ్యక్తం

హైదరాబాద్, ఫిబ్రవరి 09:

## ఏపీలో మరో దారుణం..
# ఏడో తరగతి విద్యార్థినిపై.. బాబోయ్..




నెల్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరస అత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో ఇంజినీరింగ్ విద్యార్థినిపై అత్యాచారం ఘటన వెలుగు చూసిన గంటల వ్యవధిలోనే మరో దారుణం వెలుగు చూసింది. నెల్లూరులోని ఓ శిశు మందిర్‌లో ఏడో తరగతి చిన్నారిపై వ్యాన్ డ్రైవర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. రోజూ చిన్నారిని బెదిరిస్తూ పలుమార్లు లైంగిక దాడికి ఒడికట్టాడు కామాంధుడు. ఎవరికైనా చెప్తే చంపేస్తానంటూ బెదిరించేవాడు.

## కాల్పుల మోతతో
# దండకారణ్యం మళ్లీ దద్దరిల్లింది.




మావోయిస్టులకు మళ్లీ గట్టి దెబ్బ తగిలింది.

రాయ్‌పూర్, ఫిబ్రవరి 09: చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఇద్దరు భద్రత సిబ్బంది సైతం మరణించారు. ఆదివారం..

## కేజ్రీవాల్ ఆ ఒక్క పని చేసుంటే..
# ఢిల్లీ ఫలితం మరోలా ఉండేదా




ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై రకరకాల విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఆప్ ప్రభుత్వంపై వ్యతిరేకత కారణంగానే ఆ పార్టీ ఓడిపోయిందని కొందరు చెబుతుంటే, లిక్కర్ స్కామ్, అవినీతి ఆరోపణల కారణంగా ఆప్ అధికారాన్ని కోల్పోయిందని కొందరు అభిప్రాయ పడుతున్నారు. మరోవైపు బీజేపీ ప్లాన్ ప్రకారం ఢిల్లీలో గెలుపే లక్ష్యంగా

## ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ పై
# కేంద్ర హెూంమంత్రి అమిత్ షా స్పందన

బీజాపూర్ లో కాల్పుల మోత

31 మంది నక్సల్స్ మృతి...

ఇద్దరు జవాన్ల మరణం

భద్రతా బలగాలకు ఇది

అతి పెద్ద విజయం అంటూ

అమిత్ షా ట్వీట్




ఢిల్లి: మావోయిస్టులకు ఇవాళ అతి భారీ నష్టం జరిగింది. ఛత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో 31 మంది నక్సల్స్ మృతి చెందారు. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఈ కాల్పుల ఘటనలో ఇద్దరు జవాన్లు కూడా మరణించారు. ఈ ఎన్ కౌంటర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా స్పందించారు. "భారత్ ను నక్సల్స్ రహిత దేశంగా మార్చే దిశగా భద్రతా బలగాలు బీజాపూర్ లో అతి పెద్ద విజయం సాధించాయి. ఈ ఆపరేషన్ లో 31 మంది నక్సలైట్లు మరణించారు. భారీ ఎత్తున ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి" అని అమిత్ షా సోషల్ మీడియాలో వివరించారు. ఎన్ కౌంటర్ లో ఇద్దరు జవాన్లు వీరమరణం పొందడంపై అమిత్ షా విచారం వ్యక్తం చేశారు.

## తెలంగాణలో వేడెక్కిన జీహెచ్ఎంసీ రాజకీయం




- రాజకీయంగా గ్రేటర్ హైదరాబాద్‌పై పట్టు నిలుపుకొనే వ్యూహాలు రచిస్తోంది.
- బీజేపీ, బీఆర్ఎస్ కార్పొరేటర్ల సమావేశాలతో కాంగ్రెస్ అలర్ట్ అయింది.
- అవిశ్వాసం పెట్టాలా? వద్దా? అన్నదానిపై తుది నిర్ణయం

హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ రాజకీయం వేడెక్కింది. మేయర్‌పై అవిశ్వాస తీర్మానానికి కౌంట్ డౌన్ షురూ అయింది. రేపటికి బల్దియా పాలక మండలికి నాలుగేళ్లు పూర్తి అవుతుంది. ఫిబ్రవరి 11 తర్వాత ఏ క్షణమైనా జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,

## జిల్లాలో పర్యటిస్తున్న
# ఐదుగురు మంత్రులు..



- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఐదుగురు మంత్రుల పర్యటన
- యువగళం పాదయాత్రలో ఆత్మకూరు అభివృద్ధిని పట్టాలెక్కిస్తామని హామీ ఇచ్చాం.
- అమృత్ పథకం కింద రూ.10 కోట్ల నిధులు ఇస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు.

నెల్లూరు జిల్లా: ఆత్మకూరు నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఐదుగురు మంత్రుల పర్యటన కొనసాగుతోంది. మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, పొంగూరు నారాయణ, ఎన్ఎండీ ఫరూక్, సవిత, బీసీ జనార్దన్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

## తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు




- నేడు నల్గొండ జిల్లా బీజేపీ నేతలతో బండి సంజయ్ సమావేశం
- ఢిల్లీ ఫలితాల స్ఫూర్తితో బీజేపీని గెలిపించాలని శ్రేణులకు పిలుపు

ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ నల్గొండ జిల్లా బీజేపీ నేతలతో సమావేశం నిర్వహించారు. ఆ మూడు ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీనే గెలుచుకుంటుందని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. పూర్తి కమిట్ మెంట్ తో పనిచేసే క్యాడర్ బీజేపీకే సొంతమని అన్నారు. ఢిల్లీ ఫలితాల స్ఫూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ఢిల్లీ సీఎం అభ్యర్థి ఫిక్స్..
# అధిష్టానం చూపు అతడి వైపే

- ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించేందుకు కసరత్తు
- ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై వారితో ఆయన చర్చించనున్నారు.
- ముఖ్యమంత్రి ఎవరనేది పార్టీ అగ్ర నాయకత్వం నిర్ణయిస్తుందని స్పష్టం
- దేశానికి ముఖ ద్వారమైన ఢిల్లీలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలు కల్పిస్తామని



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 09: న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఏకపక్షంగా ఓటరు పట్టం కట్టాడు. దీంతో దేశ రాజధానిలో దాదాపు 27 ఏళ్ల తర్వాత బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. అయితే ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని భారీగా నిర్వహించేందుకు ఆ పార్టీ అగ్రనేతలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించేందుకు కసరత్తు చేస్తున్నారు. అంతేకాకుండా.. ఈ కార్యక్రమానికి దేశంలోని ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను సైతం ఆహ్వానించాలని భావిస్తున్నారు. ఇదే అంశంపై ఇప్పటికే శనివారం సాయంత్రం ప్రధాని మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాతోపాటు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమావేశమైన సంగతి తెలిసిందే. ఇక న్యూఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచిదేవా.. అసెంబ్లీకి ఎన్నికైన 48 మంది

## స్వయం పరిపాలనకు ఆ గ్రామమే నిదర్శనం
# డిప్యూటీ సీఎం ప్రశంసలు..

గ్రామస్థాయి సమస్యలను స్థానిక సంస్థలే పరిష్కరించుకోవడం స్థానిక స్వయం పరిపాలనకు నిదర్శమని పవన్

గత ఐదేళ్ల కాలంలో పంచాయతీ నిధులను దుర్వినియోగం చేయడం ద్వారా పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని

15వ ఆర్థిక సంఘం ద్వారా విడుదలైన రూ.10 లక్షలతో తాగునీటి సమస్యకు గ్రామ పంచాయతీనే పరిష్కారం చూపిందని




పశ్చిమ గోదావరి జిల్లా: వైసీపీ పాలనలో స్థానిక సంస్థలు నిర్వీర్యం అయ్యాయని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. కేంద్రం విడుదల చేసిన నిధులను పంచాయతీలకు కేటాయించకుండా అప్పటి జగన్ మోహన్ రెడ్డి సర్కార్ దారి మళ్లించిందని ఆయన మండిపడ్డారు. గ్రామస్థాయి సమస్యలను స్థానిక సంస్థలే పరిష్కరించుకోవడం స్థానిక స్వయం పరిపాలనకు నిదర్శమని పవన్ చెప్పుకొచ్చారు. కానీ గత ఐదేళ్ల కాలంలో పంచాయతీ నిధులను దుర్వినియోగం చేయడం ద్వారా పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని ఆయన మండిపడ్డారు. దీని వల్ల గ్రామాల అభివృద్ధి కుంటు పడిందని పవన్ ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచే సీఎం చంద్రబాబు నాయుడు

## ఢిల్లీలో బీజేపీ గెలుపుపై డీకే అరుణ ఏమన్నారంటే..

మొదటి పేజి తరువాయి

ఢిల్లీలో బీజేపీ గెలుపుపై స్పందించిన ఆమె ఆదివారం మహబూబ్‌నగర్‌లో జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయిందని అన్నారు. స్థానిక సంస్థల్లో లబ్దికోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రోజుకోమాట చెబుతుందని, రుణమాఫీ, రైతు భరోసా అమలులో ప్రభుత్వం విఫలమయ్యిందని డీకే అరుణ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

వైఎస్సార్‌సీపీకి షాకులు మీద షాకులు..

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అటకెక్కాయి..

ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఇస్తామన్న ఆరు గ్యారంటీ పథకాలు అటకెక్కాయని, డీకే అరుణ ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల పేరు మార్చుకుంటే కేంద్రం నిధులు ఇవ్వదని అన్నారు. ప్రధాన ఆవాజ్ యోజన పథకంలో ఆయన ఫోటో లేకుంటే నిధులు ఎందుకిస్తారని ఆమె ప్రశ్నించారు. ఏ పథకాలు అమలు చేయలేక స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం హాడావిడి చేస్తోందని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడిస్తేనే ఇచ్చిన హామీలు అమలవుతాయని అరుణ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏడాది గడచినా రాష్ట్రంలో పాలన గాడిలో పడలేదన్నారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుంటే కేసీఆర్, కేజ్రీవాల్‌కు పట్టిన గతే రేవంత్ రెడ్డికి పడుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని... బీజేపీని బలపరచాలని ఆమె పిలుపిచ్చారు. కేంద్రం నిధులు లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం నడిచే పరిస్దితే లేదని, బీసీ కులగణనకు బీజేపీ, కేంద్రం వ్యతిరేకం కాదన్నారు. సర్వేలో చిత్తశుద్ధి లోపించిందని, లక్షలాది మంది వివరాలు కులగణనలో నమోదు కాలేదని డీకే అరుణ విమర్శించారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయని ఎంపీ డీకే అరుణ అన్నారు. 27 ఏళ్ల తర్వాత అవినీతి సామ్రాజ్యం హస్తినలో కూలిందని అన్నారు. మార్పు కోసమే ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆదరించారని ఉద్ఘాటించారు. తాను ఢిల్లీలో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని తెలిపారు. దేశ రాజధానిలో మంచినీళ్లు దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో తాను ఉండొచ్చని.. అది హై కమండ్ నిర్ణయమని చెప్పారు. రేవంత్ రెడ్డికి లోకల్ బాడి ఎన్నికల భయం పట్టుకుందని విమర్శించారు. అందుకే ముందు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు తర్వాత సర్పంచ్ ఎన్నికలు అంటున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ఎదురు అవుతోందని డీకే అరుణ పేర్కొన్నారు.

## ఢిల్లీ సీఎం అభ్యర్థి ఫిక్స్..
## అధిష్టానం చూపు అతడి వైపే

ఎమ్మెల్యేలతో ఆదివారం సాయంత్రం సమావేశం కానున్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై వారితో ఆయన చర్చించనున్నారు. మరోవైపు ఢిల్లీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎంపికపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో.. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఈ రోజు సాయంత్రం సమావేశం కానున్నారు. ఇంకోవైపు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రధాని మోదీ యూఎస్ పర్యటన అనంతరం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా మాజీ సీఎం సాహెబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేష్ వర్మను ఎంపిక చేసే అవకాశముందని ఓ చర్చ అయితే జరుగుతోంది. న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానం నుంచి పర్వేష్ వర్మ.. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై గెలుపొందారు. అదీకాక.. 2014,2019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పశ్చిమ ఢిల్లీ నుంచి పర్వేష్ వర్మ ఎంపీగా గెలుపొందారు. కానీ గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆయనకు బీజేపీ అగ్రనాయకత్వం టికెట్ కేటాయించలేదన్న సంగతి అందరికి తెలిసిందే. పార్టీ విజయం సాధించిన అనంతరం పర్వేష్ వర్మ విలేకర్లతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎవరనేది పార్టీ అగ్ర నాయకత్వం నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ, హెూంమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాల బలమైన నాయకత్వంలో.. ఢిల్లీలో నిజమైన మార్పు తీసుకురావడానికి తాము అవిశ్రాంతంగా కృషి చేస్తామని ప్రకటించారు. నిజాయితీ, పాదర్శకత, అభివృద్ధి కోసం ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల ఫలితాలపై ప్రధాని మోదీ సైతం స్పందించారు. ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. దేశానికి ముఖ ద్వారమైన ఢిల్లీలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్బంగా ప్రజలకు ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.

## కాల్పుల మోతతో దండకారణ్యం మళ్లీ దద్దరిల్లింది.

బీజాపూర్ జిల్లాల్లోని ఇంద్రావతి జాతీయ పార్క్ సమీపంలో మావోయిస్టులు సమావేశమయ్యారంటూ భద్రతా దళాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో ఆ పరిసర ప్రాంతాల్లో భద్రతా దళాలు కూబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించిన మావోయిస్టులు.. భద్రతా దళాలపై కాల్పులకు తెగబడ్డారు. దీంతో భద్రతా దళాలు ఎదురు కాల్పులకు దిగాయి. దీంతో దాదాపు ఐదు గంటల పాటు ఇరు వైపులా హెూరా హెూరీ కాల్పులు జరిగాయి. అనంతరం ఘటన స్థలంలో 31 మావోయిస్టుల మృత దేహాలను భద్రత సిబ్బంది గుర్తించారు. అలాగే సంఘటన స్థలంలో ఆయుధాలతోపాటు భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ ఏడాది జనవరి నుంచి నేటి వరకు ఛత్తీస్‌గఢ్‌లో వివిధ ప్రాంతాల్లో.. పలు సమయాల్లో జరిగిన ఎన్‌కౌంటర్లలో మొత్తం 81 మంది మావోయిస్టులు మరణించారు. మరోవైపు ఈ ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఇద్దరు భద్రతా సిబ్బంది.. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి చెందిన జిల్లా రిజర్వ్ గార్డ్‌తోపాటు స్పెషల్ టాస్క్ ఫోర్స్‌కు చెందిన వారని బస్తర్ ఐజీ సుందర్ రాజ్ వెల్లడించారు. ఈ కాల్పుల్లో మరో ఇద్దరు గాయపడ్డారని చెప్పారు. వీరిని ఆసుపత్రికి తరలించామన్నారు. అయితే వారికి ఎటువంటి ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పారన్నారు. వారికి మెరుగైన వైద్య చికిత్స కోసం జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించామని ఐజీ సుందర్ రాజ్ చెప్పారు.

### ఢిల్లీ సీఎం అభ్యర్థి ఫిక్స్.. అధిష్టానం చూపు అతడి వైపే

ఇంకోవైపు మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతోన్నాయన్నారు. 2026, మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆ క్రమంలో మావోయిస్టులు లొంగిపోవాలని ఆయన సూచించారు. అయితే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టుల కార్యకలాపాలు దాదాపుగా తగ్గిపోయాయి. కానీ ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యం ప్రాంతంలో మాత్రం వారి కదలికలు చురుగ్గా ఉన్నాయి. ఈ నేపథ్యంలో భద్రతా దళాలు.. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. ఆ క్రమంలో తరుచూ ఆ రాష్ట్రంలో ఎన్ కౌంటర్లు చోటు చేసుకొంటున్నాయి. ఇప్పటికే ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో భారీగా మావోయిస్టులకు ఎదురుదెబ్బ తగిలిన సంగతి తెలిసిందే.

## స్వయం పరిపాలనకు ఆ గ్రామమే నిదర్శనం:
## డిప్యూటీ సీఎం ప్రశంసలు..

నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ వ్యవస్థ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిందని చెప్పుకొచ్చారు. అందులో భాగంగానే గ్రామ పంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛ, నిర్ణయాధికారం కల్పించిందని చెప్పుకొచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. 15వ ఆర్థిక సంఘం ద్వారా పంచాయతీలకు నిధులు విడుదల చేసిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఆ నిధులను సద్వినియోగం చేసుకుంటూ పశ్చిమ గోదావరి జిల్లా విస్సా కోడేరు గ్రామం ఇప్పుడు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. 15వ ఆర్థిక సంఘం ద్వారా విడుదలైన రూ.10 లక్షలతో తాగునీటి సమస్యకు గ్రామ పంచాయతీనే పరిష్కారం చూపిందని పవన్ తెలిపారు. ఆర్థిక సంఘం నిధులతో రెండు ఫిల్టర్ బెడ్లు, నిరుపయోగంగా ఉన్న నీటిశుద్ధి కేంద్రాన్ని గ్రామస్థులే మరమ్మతు చేసుకున్నారని, అలాగే నూతన పైప్ లైన్లు వేయడం ద్వారా తాగునీటి సమస్యను పరిష్కారం చూపుకున్నారని ప్రశంసించారు. గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేసిన విస్సా కోడేరు పంచాయతీని, గ్రామ ప్రజలందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు పవన్ చెప్పారు. అలాగే ఈ అభివృద్ధి పనులను పర్యవేక్షించిన జిల్లా పంచాయతీ రాజ్, నీటి సరఫరా శాఖ అధికారులకు ప్రత్యేక అభినందనలు చెబుతున్నట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలియజేశారు.

## ఏపీలో మరో దారుణం..
## ఏడో తరగతి విద్యార్థినిపై.. బాబోయ్..

విద్యార్థిని కడుపునొప్పితో తీవ్ర అనారోగ్యానికి గురికావడంతో తల్లిదండ్రులు ప్రశ్నించారు. దీంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. వ్యాన్ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలంటూ బాధిత కుటుంబం పోలీసులను ఆశ్రయించింది. కాగా, కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే ఇదే పాఠశాలలో గతంలోనూ పలువురు విద్యార్థినిలు లైంగిక వేధింపులకు గురయ్యారని ఆరోపణలు వస్తున్నాయి. వరస సంఘటనలతో విద్యార్థినిల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థినిపై..

ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాలలో ఇంజినీరింగ్ విద్యార్థిపై అత్యాచారం జరిగిన సంగతి తెలిసిందే. పరిటాలలో పెయింటింగ్ పనిచేస్తున్న షేక్ హుస్సేన్ ప్రేమ పేరిట బీటెక్ విద్యార్థినిని లోబర్చుకున్నాడు. తన స్నేహితుడు సిద్దు ఉంటున్న రూమ్‌లో ఆమెను ఉంచి హుస్సేన్ బయటకు వెళ్లిపోయాడు. అతను బయటికి వెళ్లిపోయిన తర్వాత సిద్దు సదరు యువతిపై అత్యాచారం చేశాడు. అలాగే న్యూ ఫొటోలు తీసి అతని స్నేహితులకు చూపించాడు. ఆమెపై పలుమార్లు బెదిరింపులకు దిగాడు. సిద్దు వేధింపులు తాళలేక విద్యార్థిని కంచికచర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఘటనపై సీరియస్ అయిన పోలీసులు ఏ-1గా సిద్దు, ఏ-2గా హుస్సేన్, ఏ-3గా ప్రభుదాస్ పేర్కొంటూ కేసు నమోదు చేశారు. నిందితుడు సిద్ధుని అదుపులోకి తీసుకున్నారు.

## ఛత్తీస్ గఢ్ ఎన్ కౌంటర్ పై
## కేంద్ర హెూంమంత్రి అమిత్ షా స్పందన

మానవ వ్యతిరేక నక్సలిజంను అంతమొందించడంలో ఇద్దరు ధైర్యశీలురైన జవాన్లను కోల్పోయాం అని తెలిపారు. ఇటువంటి అమరవీరులకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. మరణించిన జవాన్లకుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని అమిత్ షా వివరించారు. ఇక, 2026 మార్చి 31 లోపే దేశంలో నక్సలిజంను రూపుమాపుతామని పునరుద్ఘాటించారు. తద్వారా దేశంలో ఏ పౌరుడు నక్సలిజం కారణంగా ప్రాణాలు కోల్పోయేపరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. కాగా, ఈ ఉదయం జరిగిన ఎన్ కౌంటర్ లో పలువురు మావోయిస్టు అగ్రనేతలు కూడా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. దీనికి సంబంధించిన కచ్చితమైన సమాచారం తెలియాల్సి ఉంది.

# జిల్లాలో పర్యటిస్తున్న ఐదుగురు మంత్రులు..

మొదటి పేజి తరువాయి



ఆత్మకూరు టిడ్కో హౌసింగ్ కాలనీలో శ్రీ సీతారా మస్వామివారి ఆలయ నిర్మాణం, పంచా యతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అతిథి గృహ నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపన చేశారు. అలాగే రహదారులు, భవనాల శాఖ నిర్మించిన నూతన అతిథి గృహాన్ని సైతం ప్రారంభించారు. బీసీ సంక్షేమ శాఖ మంజూరు చేసిన బాలికల గురుకుల పాఠశాల ప్రారంభోత్సవంలో ఐదుగురు మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ప్రసంగించారు.

### యువగళం హామీ మేరకు..

ఈ సందర్భంగా మంత్రి రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.."ఆత్మకూరు అభివృద్ధిలో మంత్రులు, ఎంపీ, పార్టీ శ్రేణులు భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉంది. ఆత్మకూరు నియోజకవర్గం పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైంది. ఉమ్మడి ఏపీలో జరిగిన అభివృద్ధిని ఒక్కశాతం కూడా వైసీపీ ఎమ్మెల్యేలు ముందుకు తీసుకెళ్లలేకపోయారు. యువగళం పాదయాత్రలో ఆత్మకూరు అభివృద్ధిని పట్టాలెక్కిస్తామని హామీ ఇచ్చాం. ఉమ్మడి ఏపీలో మొదలుపెట్టి నిలిచిన పనులను ముందుగా పూర్తి చేస్తాం. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి సోమశిల ప్రాజెక్ట్ పరిస్థితి అయోమయంగా మారినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదు. కనీసం ఒక్కతట్ట మట్టీ వేయలేదు. సోమశిలను ఆకస్మిక పర్యటన చేసి సీఎం చంద్రబాబు పరిశీలించారు. సోమశిల హైలెవల్ కెనాల్ పనులు ప్రారంభించమని ఆదేశాలిచ్చారు. అభివృద్ధి అంటే మనం తెల్లచొక్కాలు వేసుకోవడం కాదు. బీసీ రెసిడెన్షియల్ స్కూల్, ఐటీఐ కాలేజీలని మొదలెట్టాం. అమృత్ పథకం కింద రూ.10 కోట్ల నిధులు ఇస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. హౌసింగ్ స్కీమ్ నిధులు గురించి ఎంపీ వేమిరెడ్డి మాట్లాడారు. ఏఎస్ పేట దర్గాకి వక్ఫ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ నిధులు ఇస్తామని చెప్పారని" తెలిపారు.

అన్నీ సరిచేస్తున్నాం..

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ.."ఎన్డీయే ప్రభుత్వం బీసీల ప్రభుత్వం. కేంద్ర బడ్జెట్‌లో రూ.36 వేల కోట్లు బీసీలకు కేటాయించారు. ప్రతి ఇంటి నుంచి ఒక ఉత్పత్తిదారుడు రావాలనేది మా ఆకాంక్ష. హైస్కూళ్లలో డైట్ బిల్లుల బకాయిలు పేరుకుపోయాయి. అవన్నీ సరి చేస్తున్నాం. పులివెందులలో సైతం బీసీ హాస్టల్ నిర్వీర్యంగా ఉంది. దాంతోపాటు అన్ని హాస్టళ్లని ముందుకు తీసుకువెళ్తున్నాం. రాబోయే ఏడాది నుంచి అన్ని హాస్టళ్లలో విద్యార్థులకి సన్నబియ్యం అన్నం పెట్టాలని మంత్రి నారా లోకేశ్ భావిస్తున్నారు. ఇవ్వని హామీలనీ సైతం పూర్తి చేస్తున్నాం. వైసీపీ నేతలు ఏదేదో మాట్లాడుతున్నారు. దగ్గర్లోనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయబోతున్నామని" చెప్పారు.

పునర్ నిర్మాణం చేపట్టాం..

ఏపీలో 27 వేల కి.మీ. రోడ్లలో వాహనాలు తిరిగే పరిస్థితి లేదని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. అవన్నీ పునర్ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే 70 శాతం పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. వైసీపీ హయాంలో జరిగిన పనులకు సంబంధించిన రూ.2500 కోట్ల నిధులు కూటమి ప్రభుత్వం ఇచ్చినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నిర్ణయాల వల్లే పెద్ద సంఖ్యలో జాతీయ రహదారులు వచ్చాయని చెప్పారు. బీపీపీ మోడల్ ద్వారా 13 వేల కి.మీ. రోడ్ల వెడల్పు పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు. అలాగే నెల్లూరు జిల్లాలో రోడ్ల కోసం రూ.37 వేల కోట్ల నిధులు కేటాయించినట్లు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.

వైఎస్ జగన్ వల్లే..

మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. "మంత్రి ఆనం అందరితోనూ చర్చించి ఆత్మకూరుకి నిధులు తెస్తున్నారు. టిడ్కో ఇళ్ల వద్ద ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ప్రతి ఒక్క కుటుంబం హాయిగా ఉండాలనే లక్ష్యంతో టిడ్కో ఇళ్లని డిజైన్ చేశాం. ఏపీలో టిడ్కో ఇళ్ల నిర్మాణం తిరిగి మొదలైంది. గత టీడీపీ ప్రభుత్వంలో 4,90,000 టిడ్కో ఇళ్లు టీడీపీ ప్రకటిస్తే జగన్ సర్కార్ వాటిని 2,61,000 కు కుదించింది. వాటిలో మేమే ఎక్కువ భాగం పూర్తి చేశాం. జగన్ ఖజానా ఖాళీ చేసి వెళ్లిపోయారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 15వ పంచవార్షిక నిధులన్నీ మళ్లించేశారు. 2019లో రూ.5,300 కోట్లు ఏషియన్ బ్యాంకులో లోన్ మంజూరు చేయిస్తే, జగన్ నిర్లక్ష్యం వల్ల అవి ఆగిపోయాయి. స్వచ్ఛభారత్, అమృత్ పథకాల నిధులు సైతం వెనక్కిపోయాయి. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సరిచేస్తోంది. ఏపీలో రూ.1,300 కోట్ల నిధులు స్థానిక సంస్థలకి రిలీజ్ చేస్తామని" చెప్పారు.

# తెలంగాణలో వేడెక్కిన జీహెచ్ఎంసీ రాజకీయం

మొదటి పేజి తరువాయి

డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిలపై అవిశ్వాసం పెట్టే అవకాశం ఉంది. బీజేపీ తెలంగాణ అధ్యక్షులు కిషన్ రెడ్డితో జీహెచ్ఎంసీ బీజేపీ కార్పొరేటర్లు ఇవాళ (ఆదివారం) సమావేశం అయ్యారు. రెండు రోజుల్లో మాజీ మంత్రి కేటీఆర్‌తో బీఆర్ఎస్ కార్పొరేటర్లు సమావేశం కానున్నారు. మేయర్ విజయలక్ష్మిపై అవిశ్వాసానికి బీఆర్ఎస్ కార్పొరేటర్లు పట్టుబడుతున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కార్పొరేటర్ల సమావేశాలతో కాంగ్రెస్ అలర్ట్ అయింది. ఎల్లుండి మేయర్‌తో కాంగ్రెస్ కార్పొరేటర్లు సమావేశం కానున్నారు. అవిశ్వాస తీర్మానంపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించే అవకాశం ఉంది.

వ్యూహాలు రచిస్తున్న బీఆర్ఎస్...

కాగా, మేయర్ గద్వాల విజయలక్ష్మిపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని బీఆర్ఎస్ యోచిస్తోంది. తమ పార్టీ తరఫున కార్పొరేటర్‌గా గెలిచి జీహెచ్ఎంసీ మేయర్ పదవిని చేపట్టిన విజయలక్ష్మి.. కాంగ్రెస్‌లోకి మారిన నేపథ్యంలో ఈ ఆలోచన చేస్తోంది. తద్వారా రాజకీయంగా గ్రేటర్ హైదరాబాద్‌పై పట్టు నిలుపుకొనే వ్యూహాలు రచిస్తోంది. ఇందుకు సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తోంది. ఈ మేరకు కొన్ని రోజుల క్రితం జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో గ్రేటర్ పరిధిలోని ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమైన విషయం తెలిసిందే.

మద్దతు కూడగట్టడంపై కసరత్తు..

ఈ సందర్భంగా మేయర్‌పై అవిశ్వాసం విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. పార్టీకి ప్రస్తుతం ఉన్న బలం ఎంత? ఇతర సభ్యుల మద్దతు కూడగట్టడం ఎలా? అన్న అంశాలపై ఈ భేటీలో మాట్లాడారు. గ్రేటర్‌పై పట్టు జారలేదన్న సంకేతాలిచ్చేలా అవిశ్వాసం ఉండాలని, ఒకవేళ తగినంత మంది సభ్యుల మద్దతులేక అవిశ్వాసం వీగిపోతే.. ప్రతికూల పరిణామాలు ఉంటాయన్న అభిప్రాయమూ వ్యక్తమైనట్టు సమాచారం. అవిశ్వాసం పెట్టాలా? వద్దా? అన్నదానిపై తుది నిర్ణయం తీసుకుంటామని ఓ ఎమ్మెల్యే తెలిపారు.

హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ రాజకీయం వేడెక్కింది. మేయర్‌పై అవిశ్వాస తీర్మానానికి కౌంట్ డౌన్ షురూ అయింది. రేపటికి బల్దియా పాలక మండలికి నాలుగేళ్లు పూర్తి అవుతుంది. ఫిబ్రవరి 11 తర్వాత ఏ క్షణమైనా జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిలపై అవిశ్వాసం పెట్టే అవకాశం ఉంది. బీజేపీ తెలంగాణ అధ్యక్షులు కిషన్ రెడ్డితో జీహెచ్ఎంసీ బీజేపీ కార్పొరేటర్లు ఇవాళ (ఆదివారం) సమావేశం అయ్యారు. రెండు రోజుల్లో మాజీ మంత్రి కేటీఆర్‌తో బీఆర్ఎస్ కార్పొరేటర్లు సమావేశం కానున్నారు. మేయర్ విజయలక్ష్మిపై అవిశ్వాసానికి బీఆర్ఎస్ కార్పొరేటర్లు పట్టుబడుతున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కార్పొరేటర్ల సమావేశాలతో కాంగ్రెస్ అలర్ట్ అయింది. ఎల్లుండి మేయర్‌తో కాంగ్రెస్ కార్పొరేటర్లు సమావేశం కానున్నారు. అవిశ్వాస తీర్మానంపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించే అవకాశం ఉంది.

వ్యూహాలు రచిస్తున్న బీఆర్ఎస్...

కాగా, మేయర్ గద్వాల విజయలక్ష్మిపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని బీఆర్ఎస్ యోచిస్తోంది. తమ పార్టీ తరఫున కార్పొరేటర్‌గా గెలిచి జీహెచ్ఎంసీ మేయర్ పదవిని చేపట్టిన విజయలక్ష్మి.. కాంగ్రెస్‌లోకి మారిన నేపథ్యంలో ఈ ఆలోచన చేస్తోంది. తద్వారా రాజకీయంగా గ్రేటర్ హైదరాబాద్‌పై పట్టు నిలుపుకొనే వ్యూహాలు రచిస్తోంది. ఇందుకు సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తోంది. ఈ మేరకు కొన్ని రోజుల క్రితం జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో గ్రేటర్ పరిధిలోని ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమైన విషయం తెలిసిందే.

మద్దతు కూడగట్టడంపై కసరత్తు..

ఈ సందర్భంగా మేయర్‌పై అవిశ్వాసం విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. పార్టీకి ప్రస్తుతం ఉన్న బలం ఎంత? ఇతర సభ్యుల

# కేజ్రీవాల్ ఆ ఒక్క పని చేసుంటే.. ఢిల్లీ ఫలితం మరోలా ఉండేదా

మొదటి పేజి తరువాయి



పనిచేయడంతో పాటు.. యూనియన్ బడ్జెట్‌లో రూ.12 లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు కల్పించడంతోనే ఆ పార్టీ అధికారంలోకి వచ్చిందని విశ్లేషించేవారు లేకపోలేదు. ఇవ్వన్నీ ఒక ఎత్తైతే.. అసలు కేజ్రీవాల్ ఓడిపోవడానికి మరో కారణం ఉందనే చర్చ జరుగుతోంది. రాజకీయ వ్యూహాలు పన్నడంలో కేజ్రీవాల్‌కు మంచి రికార్డు ఉన్నప్పటికీ.. ఢిల్లీ ఎన్నికల విషయంలో ఆయన వ్యూహాలు విఫలమైనట్లు తెలుస్తోంది. టికెట్ల కేటాయింపు విషయంలోనే కేజ్రీవాల్ ఫెయిల్ అయ్యారనే టాక్ వినిపిస్తోంది. టికెట్ ఇవ్వని అభ్యర్థులను బుజ్జగించి ఉంటే ఢిల్లీ ఫలితం మరోలా ఉండేదనే చర్చ జరుగుతోంది. కేజ్రీవాల్ ఎవరిని బుజ్జగించి ఉండాల్సింది.. ఆప్ ఓటమికి అసలు కారణం ఏమిటో తెలుసుకుందాం.

పోలింగ్‌కు ముందు బిగ్ షాక్..

కేజ్రీవాల్ ఈ ఎన్నికల్లో కొందరు సిట్టింగ్‌లకు సీట్లు నిరాకరించారు. అదే సమయంలో అసంతృప్తులను బుజ్జగించడంలో విఫలమయ్యారు. దీనిని అవకాశంగా తీసుకున్న బీజేపీ ఆప్ అసంతృప్తి నేతలను పోలింగ్‌కు కొద్దిరోజుల ముందు తమ పార్టీలో చేర్చుకుంది. అప్పటికే ఆయా నియోజకవర్గాల్లో బీజేపీ తరపున ఇతర అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వారికి మద్దతుగా ఈ ఎమ్మెల్యేలు తమ సొంత నియోజకవర్గాల్లో ప్రచారం చేశారు. దీంతో గత ఎన్నికల్లో ఆప్ గెలుచుకున్న ఈ ఎనిమిది స్థానాలను ఈ ఎన్నికల్లో బీజేపీ కైవసం చేసుకుంది. అసంతృప్త నేతలను కేజ్రీవాల్ బుజ్జగించి ఉంటే, ఆ నేతలు పార్టీ మారే అవకాశాలు తక్కువగా ఉండేవి. సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఆప్ అభ్యర్థుల తరపున ప్రచారం చేసి ఉంటే ఢిల్లీ ఫలితం మరోలా ఉండి ఉండేదనే చర్చ జరుగుతోంది. కేజ్రీవాల్ చేతులారా 8 స్థానాలను వదులుకున్నారనే ప్రచారం జరుగుతోంది. 70 అసెంబ్లీ స్థానాలున్న ఢిల్లీలో 48 స్థానాలు బీజేపీ గెలుచుకోగా.. 22 స్థానాల్లో ఆప్ గెలిచింది. ఈ ఎనిమిది స్థానాలు ఆప్ గెలిచి ఉంటే 30 వరకు ఆప్ కైవసం చేసుకోవడానికి అవకాశాలు ఉండేవని, ఆ నేతల ప్రభావం పక్క నియోజకవర్గాల మీద ఉంటుందని, ఒకట్రెండు నియోజకవర్గాల్లో ఈనేతల ప్రభావం చూపించినా మెజార్టీ మార్క్‌కు ఆప్ దగ్గరగా వెళ్లే అవకాశం ఉండేదనే ప్రచారం జరుగుతోంది.

ఆ ఎనిమిది నియోజకవర్గాలు ఇవే..

గత ఎన్నికల్లో పాలెం, త్రిలోక్‌పురి, మాదీపూర్, కస్తూర్‌బానగర్, ఉత్తమ్ నగర్, బిజ్వాసన్, మెహ్రౌలీ, ఆదర్శ్‌నగర్ స్థానాల్లో ఆప్ అభ్యర్థులు గెలిచారు. వీరికి ఈ ఎన్నికల్లో కేజ్రీవాల్ సీట్లు నిరాకరించారు. దీంతో భావన భావనా గౌర్, రోహిత్, గిరీష్ సోని, మదన్ లాల్, రాజేష్ రిషి, బిఎస్ జూన్, నరేష్ యాదవ్, పవన్ శర్మలు పోలింగ్‌కు ముందు బీజేపీలో చేరారు. కమలం పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేయడం బీజేపీకి కలిసొచ్చింది. ఈ ఎనిమిది స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. కేజ్రీవాల్ చేతులారా 8 సీట్లను వదులుకున్నారని, దీంతో ఆప్ ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చిందనే ప్రచారం జరుగుతోంది.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో త్వరలో బీసీ సభ

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో త్వరలో బీసీ సభ నిర్వహిస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రకటించారు. ఈ బీసీ సభకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరవుతారన్నారు. కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించిన చోటే ఈ సభను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆ పార్టీలోని బీసీ నేతలతో మాజీ మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బీసీ నేతల సమావేశంలో మాట్లాడి దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు. కుల గణన మళ్లీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ అభిప్రాయపడుతోందని తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకై మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రెస్ మీట్లు పెడుతోందన్నారు.

సీఎం రేవంత్‌కి హరీష్ రావు బహిరంగ లేఖ

మరోవైపు సిద్దిపేటలో రైతులకు వెంటనే వడ్ల బోనస్ విడుదల చేయాలని సిఎం రేవంత్ రెడ్డిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. అందులోభాగంగా ఈ అంశంపై సీఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. ఆ లేఖను విడుదల చేసిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. వడ్లకు బోనస్ విషయంలో రైతుల్ని ప్రభుత్వం మోసం చేస్తుందని మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు గొప్పగా ఉన్నాయి.. కానీ అందుకు తగ్గట్లుగా ఆయన చేతలయితే లేవన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటల మనీషా? లేక మోసపు మనీషా అంటూ హరీష్ రావు సందేహం వ్యక్తం చేశారు. బోనస్ డబ్బుల కోసం కలెక్టరేట్, అధికారుల చుట్టూ రైతులను తిరుగుతున్నారని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా.. రూ. 2 లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు బోనస్ అన్ని మోసాలేనంటూ ఎద్దేవా చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌ను పూర్తిగా విస్మరించారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు.

ఢిల్లీ సీఎం అభ్యర్థి ఫిక్స్.. అధిష్టానం చూపు అతడి వైపే

రెండో పంటకు పెట్టుబడి లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రూ. 432 కోట్లు బోనస్ బకాయిలు ఉన్నాయని గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు ఉత్తర కుమార ప్రగల్భాలుగా మారాయంటూ హరీష్ రావు వ్యంగ్యంగా అన్నారు. బిఆర్ఎస్‌ను ఇష్టమొచ్చినట్లు తిడుతున్నావు.. మాకు తిట్టడం రాదనుకున్నారా? అని ప్రశ్నించారు. కానీ తమకు సంస్కారం ఉంది.. మీకు లేదన్నారు. కందులు కూడా ఎకరానికి మూడు క్వింటాళ్ల మాత్రమే కొంటారని.. ఎన్నికల వేళ హామీల కోతలు.. గెలిచాక అమలులో కోతలు అంటు రేవంత్ సర్కార్‌కు చురకలంటించారు.

దండకారణ్యంలో ఎన్‌కౌంటర్.. మావోయిస్టులకు భారీ దెబ్బ

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా రైతు.. ఆయనకు తెలిసే ఇది జరుగుతున్నదా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. మేనిఫెస్టోలో కందులకు సైతం రూ. 400 బోనస్ ఇస్తామన్నారని గుర్తు చేశారు. కానీ కందులు రూ.7,550 మద్దతు ధర, ప్రభుత్వం బోనస్‌తో కలిపి రూ.7,950 కి కొనాల్సి ఉందన్నారు. కందులు పండించడం రైతులు చేసిన నేరమా? అని ప్రశ్నించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్రాప్ బుకింగ్ చేయక పోతే అ తప్పు రైతులదా? అని సందేహం వ్యక్తం చేశారు. క్రాప్ బుకింగ్‌లో మిస్సింగ్ రైతులకు అనుమతి ఇవ్వాలని అధికారులు కోరితే ప్రభుత్వం మాత్రం స్పందించడం లేదన్నారు. షరతులు లేకుండా మొత్తం కందులు కొనాలని తాము ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. సన్ ఫ్లవర్ రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. నూనెల వచ్చే పంటలు పండిస్తే.. ప్రభుత్వం వారికి శఠగోపం పెడుతున్నారన్నారు. సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో రైతులు రూ. 6 వేలకే విక్రయిస్తున్నారని చెప్పారు. విదేశీ మారక నిల్వలను కాపాడుతున్న నూనె రైతులకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందన్నారు. ఇది కోతల సర్కారు.. ఎన్నికల ముందు ఆ కోతలు.. ఎన్నికల తరువాత ఈ కోతలంటూ ఎద్దేవా చేశారు. కోతలు, షరతులు లేకుండా రైతులు పండించిన పంట మెత్తం కొనాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. రైతు భరోసాలో సైతం ఈ సర్కారు కోత పెడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల రైతు కనకవ్వకు రూ. 4,650 పడాలి.. కానీ రూ.1,650 మాత్రమే నగదు ఖాతాలో పడిందని.. ఇవేమీ కోతలు అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా హరీష్ రావు నిలదీశారు. నవంబర్ 30వ తేదీన సిఎం 2,750 కోట్ల చెక్ మహబూబ్ నగర్‌లో ఇస్తే ఇప్పటి వరకు పైసలు ఎందుకు పడటం లేదని ఈ సర్కార్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎం ఏమైనా డమ్మీ చెక్ ఇచ్చారా? అని వ్యంగ్యంగా అడిగారు. రేవంత్ సర్కారు సిత్రాలు.. చాలా ఉన్నాయన్నారు. ఈ రేవంత్ సర్కారుకు వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్ తాను తవ్వుకున్న గోతిలో తనే పడుతున్నదన్నారు. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ ప్రజలు.. కాంగ్రెస్ పార్టీకి మంగళం పాడరని గుర్తు చేశారు. ఇక్కడ కూడా ఎన్నికలు ఎప్పుడూ వస్తాయా? ఎప్పుడూ కాంగ్రెస్‌ను గాల్లో కలుపుదామనా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. బిఆర్ఎస్‌ది జగమంతా పాలన అయితే, కాంగ్రెస్‌ది సగమంత పాలన అని అభివర్ణించారు.

# బాలికలకు సమాజం పై అవగా..

పులివెందుల : పులివెందుల పట్టణంలోని వెలమ వారి పల్లి లో ఉన్న బిసి బాలికల సాంఘిక సంక్షేమ పాఠశాల నందు బాలికలకు సమాజంలో






బాలికలపై జరుగుతున్న అరాచకాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సిఐ నరసింహులు మాట్లాడుతూ తమతో ఎవరు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు అన్న విషయంపై గమనించి వారి ప్రవర్తన కాస్త ఇబ్బందిగా మరియు అనుమానంగా ఉంటే వెంటనే తల్లిదండ్రుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గండి ఘాట్ రోడ్డు లో లారీ -ఆర్టీసీ బస్సు ఎదురెదురు

## క్రాస్ చేయబోయి ఇరుక్కున్న వాహనలు భారీగా ట్రాఫిక్ జామ్

చక్రాయపేట : రాయచోటి వేంపల్లి ప్రధాన రహదారి లో గండి క్షేత్రం వద్ద ఉన్న ఘాట్ లో రోడ్ లో ఆర్టీసీ బస్సు - లారీ రెండు ఎదురెదురుగా రావడంతో క్రాస్ చేయలేక రోడ్డు మధ్యలో ఇరుక్కున్నాయి. ఇరుకైన ప్రదేశం కావడంతో రెండు వాహనాలు అటు వెళ్లలేక ఎటు వెళ్లలేక మధ్యలో నిలిపేశారు.ఒక పక్క






కొండ ఉన్నప్పటికీ మరొకపక్క పాపాఘ్ని నది అంచున బస్సు ప్రమాదకర స్థాయి లో నిలిపి వేయడం తో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.రెండు వాహనాలు ఆగడం తో సుమారు 2 గంటల పాటు ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది .వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు ఘాట్ రోడ్డు అని తెలిసినా కూడా ఆర్టీసీ డ్రైవర్ కనీసం ఎదురుగా వస్తున్న వాహనాన్ని చూసి ఆగకుండా వెళ్ళడం తో ఘటన చోటుచేసుకుందనీ బస్సు ప్రయాణికులు తెలిపారు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్ సమస్యను చక్కదిద్దారు.

## వివాహానికి హాజరైన జనసేన

## జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్,టి.సి.వరుణ్.

## -నూతన దంపతులను ఆశీర్వదించిన జనసేన నాయకులు.

అనంతపురము : శనివారము తాడిపత్రి పట్టణం శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపంలో జరిగిన ఈ



వివాహ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురము జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, అహుడ చైర్మన్ శ్రీ టి.సి.వరుణ్, అనంతపురము నగర జనసేన పార్టీ అధ్యక్షులు పొదిలి బాబురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించారు. వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యుల ఆత్మీయ ఆతిథ్యాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో సింగనమల నియోజకవర్గం ఇంచార్జ్ సాకే మురళి, నగర ఉపాధ్యక్షులు శ్రీ జక్కిరెడ్డి ఆదినారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ అబ్దుల్, జిల్లా కార్యదర్శిలు సంజీవ రాయుడు, శ్రీ ఇండ్ల కిరణ్ కుమార్, శ్రీ చొప్పా చంద్ర, జిల్లా సహాయ కార్యదర్శులు శ్రీ అవుకు విజయకుమార్,ముప్పూరి కృష్ణ, మరియు నాయకులు,బాలన్న (అడ్వకేట్), విజయభాస్కర్, శ్రీ వినయ్,,సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఖాద్రీనృసింహుశుని దర్శనానికి భక్తుల రద్ది

## భక్త ప్రహ్లాద దర్శనము పాప విమోచనం

కదిరి పట్టణం, : ప్రహ్లాద సమేత స్వయంభూగా వేలశి యున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము కదిరి పట్టణము - 515591, శ్రీ సత్యసాయి జిల్లా., ఆంధ్రప్రదేశ్ ఫోన్ నెం : 08494 - 221066, 221366 శ్రీ ఖాద్రీనృసింహుశుని దర్శనానికి భక్తుల రద్ది భక్త ప్రహ్లాద దర్శనము పాప విమోచనం భీష్మ ఏకాదశి నవ నరసింహుని క్షేత్రములలో కెల్ల భక్త ప్రహ్లాద సమేతముగా స్వయంభూగా వేలశియున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయము, చారిత్రాత్మకంగా వాసికెక్కిన



ప్రశిద్దిమైన వైష్ణవ క్షేత్రం. శుభకరమైన మాఘమాసము, శుద్ధ ఏకాదశి, నక్షత్రం:మృగశిర రెండ శనివారము రోజు నేడు 08.02.2025 తేదిన శ్రీ ఖాద్రీ నృసింహుని దర్శనమునకు పోట్టెత్తిన భక్తుల రద్ది. శ్రీ స్వామి వారి దర్శనార్థము తెల్లవారుఝామున నుండి బారులు తీరున భక్తుల రద్ది, ముఖ్యంగా స్వామి ఇంటి ఇలవెల్పుగా వుండే భక్తులు, కర్నాటక రాష్ట్రములోని వివిధ ప్రాంతముల నుండి అధికముగా వచ్చిన భాక్తాదులు. భక్తుల రద్దితో క్కికిరిసిన ఆలయ ప్రాంగణముతో పాటు తీరుమాడ వీధులు. స్వామి వారి ఇలవెల్పు అయిన భక్తాదులు స్వామి వారికి తలనీలాలను, తులభారము మొక్కుబడులు సమర్పించు కొనుచున్నారు.. భక్తుల సౌక్యార్థము అతి శీఘ్రదర్శనము, ప్రత్యేక దర్శనము, ఉచిత దర్శనము క్యూలైన్లు ఏర్పాటుచేయడమైనది..



## హస్తినలో రెపరెపలాడిన కాషాయ జెండా.

## -గల్లీ నుంచి ఢిల్లీ దాకా బిజెపి సొంతం.

అనంతపురం : దేశ రాజధాని అయిన ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ చారిత్రాత్మకమైన ఎన్నికల విజయాన్ని అందుకున్నందుకు భారతీయ జనతా పార్టీ నాయకులు శనివారం రోజున, స్థానిక టవర్ క్లాక్ దగ్గర విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా భారతీయ జనతా పార్టీ



జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ గారు మాజీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు చిరంజీవి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ,నాయకత్వం మీద నమ్మకంతో అభివృద్ధిని ఆశిస్తూ స్కాముల నుండి విముక్తి కోరుతూ ఢిల్లీ ప్రజలు భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి అద్భుతమైన విజయాన్ని అందించడం శుభ పరిమాణం అని, తమ తలరాతలు మార్చేలా స్పష్టమైన తీర్పునిచ్చిన ఢిల్లీ ఓటర్లకు ప్రత్యేకమైన అభినందనలు, అవినీతిని అంతం చేస్తామని గత పది సంవత్సరాలుగా ప్రజలు నమ్మించి అధికారాన్ని చేపట్టిన కేజ్రీవాల్ అధికారం వచ్చాక దేశంలోనే అవినీతిపరుల్లో ఒకరిగా నిలిచిపోయాడు, ఢిల్లీ ప్రజలను మోసం చేస్తూ గత పది సంవత్సరాలుగా పరిపాలించిన తీరును నిరసిస్తూ ప్రజలు భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టి కేజ్రి వాల్ కు సరైనటువంటి బుద్ధి చెప్పారని, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్లో వారు మాట్లాడుతూ అనేక అసత్యపు మాటలు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించాలని ప్రయత్నం చేశారని ఈరోజు ఢిల్లీ ప్రజలు దేశాన్ని నుంచి కాంగ్రెస్ పార్టీని వారి కూటమిని తప్పించడానికి సరైన నిర్ణయం తీసుకున్నారని, నిరంతరం ప్రజలకు సేవ చేస్తూ అభివృద్ధి ధ్యేయంగా నడుస్తున్న మోడీ గారి పైన నమ్మకంతో దేశవ్యాప్తంగా బిజెపి ఆదరిస్తున్న ప్రజలకు పాదాభివందనాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్ రత్నమయ్య గారు,కడప జిల్లా ఇన్చార్జ్ వెంకటేశ్వర్ రెడ్డి గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిరణ్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు గీతామాధురి, వీరాంజనేయులు, నాగేంద్ర, మండల అధ్యక్షులు చిత్రాల రాజేష్, లక్ష్మణ్, చంద్ర మోహన్,చిరంజీవి, పవన్ దర్శన్, అంజిబాబు,సాకే శివశంకర్, వెంకటేష్, వివేక్, గంగా రాజేష్, మనోహర్, మల్లీశ్వరి,అనంతకుమారి, నాగరాజు, చక్రధర్,రవి తదతరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ-శాఖ హాస్టళ్లలో

టెన్త్ లో వంద శాతం రిజల్ట్ రావాల్సిందే

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

తరుచూ హాస్టళ్లను సదర్శించండి

జిల్లా స్థాయి బీసీ సంక్షేమశాఖాధికారులకు మంత్రి ఆదేశం

తిరుపతి : తిరుపతి : కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా రాబోయే పదో తరగతి పరీక్షల్లో బీసీ హాస్టళ్లలో వంద శాతం మేర ఫలితాలు రావాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. ఇందుకోసం విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి స్పెషల్ క్లాస్ లు నిర్వహించాలని ఆదేశించారు. శనివారం తిరుపతిలో పద్మావతి గెస్ట్ హౌస్ లో జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత సమీక్షా సమావేశం నిర్వహించారు. మరో నెల రోజుల్లో జరగనున్న పదో తరగతి పరీక్షల నేపథ్యంలో బీసీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల విద్యార్థుల ప్రిపరేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్టళ్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులను ఒత్తిడికి గురిచేయకుండా, పరీక్షలకు సిద్ధమయ్యేలా సన్నద్ధం చేయాలన్నారు. పాఠాలపై అవగాహన కలిగేలే బోధించాలన్నారు. మెటీరియల్ అందజేయాలని, వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకం నిలబెట్టుకునేలా కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా పదో తరగతిలో ఫలితాలు వచ్చేలా



కృషి చేయాలన్నారు.

### నిధుల సమీకరణలో అలసత్వం వద్దు

బీసీ హాస్టళ్ల అభివృద్ధికి ప్రభుత్వం అందజేసే నిధులతో పాటు సీఎస్ఆర్ ఫండ్స్, ఎంపీ ల్యాడ్స్ నిధుల సేకరించాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను మంత్రి సవిత ఆదేశించారు. సీఎస్ఆర్ ఫండ్స్ కోసం జిల్లా పరిధిలో పరిధిలో ఉన్న పరిశ్రమల యాజమాన్యాలను కలవాలన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ ను సంప్రదించాలన్నారు. పార్లమెంట్ సభ్యుల నుంచి ఎంపీ ల్యాడ్స్ నిధులు వచ్చేలా కృషి చేయాలన్నారు. ఎంపీలిచ్చే నిధులతో వారి పార్లమెంట్ పరిధిలో ఉన్న బీసీ హాస్టళ్ల అభివృద్ధికి వెచ్చించనున్నట్లు తెలియజేయాలన్నారు.

ఇప్పటికే రాష్ట్రంలో అందరూ ఎంపీలకు ఎంపీ ల్యాడ్స్ నిధుల కోసం లేఖలు రాసినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే కొందరు ఎంపీలు తమ పార్లమెంట్ పరిధిలో ఉన్న బీసీ హాస్టళ్ల అభివృద్ధి నిధుల కేటాయింపునకు అంగీకారం తెలిపారన్నారు. గత బడ్జెట్ లో కేటాయించిన నిధులు వినియోగించి హాస్టళ్ల మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. దాతలను సంప్రదించి, విరాళాలు సేకరించి హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని మంత్రి సవిత సూచించారు.

### ఎప్పటికప్పుడు హాస్టళ్లను సందర్శించండి

జిల్లా స్థాయి బీసీ సంక్షేమ శాఖాధికారులు ఎప్పటికప్పుడు తమ పరిధిలో ఉన్న హాస్టళ్లను సందర్శించాలని మంత్రి సవిత ఆదేశించారు. తప్పనిసరిగా హాస్టల్ విజిట్స్ చేయాలని, దీనికి సంబంధించిన నివేదిక తనకివ్వాలని స్పష్టంచేశారు. జిల్లాస్థాయి అధికారులు తరుచూ హాస్టళ్లు సందర్శించడం వల్ల వార్డెన్లు, ఇతర సిబ్బంది అప్రమత్తంగా ఉంటారన్నారు. గత ప్రభుత్వం పెట్టిన డైట్ బకాయిలు చెల్లించామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మన చేతిలో ఉందని, అధికారులంతా బాధ్యతాయుతంగా పనిచేయాల్సి ఉందని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ సమీక్షా సమావేశంలో బీసీ జిల్లా సంక్షేమ శాఖాధికారి చంద్రశేఖర్, ఏబీసీడబ్ల్యూఈవోలు బి.జ్యోస్న, ఐ.కృష్ణయ్య, కె.లక్ష్మీనారాయణ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# 2 నెలల్లో వంద శాతం మేర

'బీసీ' యూనిట్లు గ్రౌండింగవ్వాలి

రాష్ట్ర బీసీ శాఖ మంత్రి సవిత

తిరుపతి: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మరో రెండునెలల్లో ముగియనుందని, ఆలోగా బీసీ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో అందజేస్తున్న స్వయం ఉపాధి పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి, యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. శనివారం తిరుపతిలో పద్మావతి గెస్ట్ హౌస్ లో జిల్లా బీసీ కార్పొరేషన్, చేనేత, జౌళిశాఖాధికారులతో మంత్రి సవిత సమీక్షా సమావేశం నిర్వహించారు. బీసీలను ఆర్థికంగా పైచేయి సాధించడానికి సీఎం చంద్రబాబునాయుడు బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఇందుకోసం పాడి, గొర్రెలు, మేకల పెంపకం యూనిట్లు, మహిళలకు కుట్టుమిషన్లతో పాటు ఈవెంట్ మేనేజ్ మెంట్ నిర్వహణపై ఆర్థిక సాయమందించనున్నట్లు తెలిపారు. జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటుకు కూడా ఆర్థిక సాయమందిస్తున్నామన్నారు. అన్నికుల వృత్తులవారికి ఆర్థిక భరోసా కలిగించేలా యూనిట్లఏర్పాటుకు సబ్సిడీతో కూడిన రుణాలు అందజేస్తున్నామన్నారు. బీసీ స్వయంఉపాధి యూనిట్ల దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 12వ తేదీ వరకూ పొడిగించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. రాబోయే రెండు నెలల కాలంలో జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు అన్ని యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకే ప్రాధాన్యమివ్వాలన్నారు. యూనిట్ల ఏర్పాటు



ఇబ్బందులు రాకుండా జిల్లా స్థాయి బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకోవాలని బీసీ కార్పొరేషన్ అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఆధ్వర్యంలో యూనిట్ల నిర్వహణపై మంత్రి ఆరా తీశారు.

### చేనేతకు పెద్దపీట

జిల్లాలో చేనేత వస్త్రాల విక్రయాలకు తీసుకుంటున్న చర్యల గురించి చేనేత, జౌళి శాఖాధికారులను మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు చేనేత పరిశ్రమకు పెద్ద పీట వేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వీవర్ శాలలు, టెక్స్ టైల్స్ పార్కులతో చేనేత క్లస్టర్లు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేతన్నలకు 365 రోజులూ పనికల్పించడమే సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ధ్యేయమన్నారు. దీనిలో భాగంగానే చేనేతరంగానికి ఆర్థిక పరిపుష్టి కలిగేలా నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. నూతన టెక్స్ టైల్స్ పాలసీ తీసుకొ చ్చామన్నారు. పలు రాయితీలు నేతన్నలకు అందిస్తు న్నామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీదేవి, చేనేత జౌళి శాఖ ఏడీ పి.వరప్రసాద్, ఆప్కో జిల్లా మార్కెటింగ్ అధికారి కోటేశ్వరరావు, ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఏడీ వెంకట్రావు, లేపాక్షి మేనేజర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# గొందిరెడ్డిపల్లి ఇండస్ట్రియల్,ఎస్టేట్ లో సమస్యలు పరిష్కరించండి.

-ఎమ్మెల్యే పరిటాల సునీతకు పారిశ్రామిక వేత్తల విజ్ఞప్తి.

-ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో అరటి మొక్కల ల్యాబ్ ను పరిశీలించిన సునీత.

-నీరు, ఐలా ఆమోదం, విద్యుత్, స్టాంప్ డ్యూటీ మినహాయింపుపై ఎమ్మెల్యేకు విజ్ఞప్తి.

-అధికారులతో మాట్లాడి సమస్యల్ని పరిష్కరిస్తానని సునీత హామీ.

రాప్తాడు, : రాప్తాడు మండలంలోని గొందిరెడ్డిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఏపీఐఐసీ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీతకు చిరు పారిశ్రామికవేత్తలు విజ్ఞప్తి చేశారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో ఉన్న ఎలైట్ బయోటెక్నాలజీస్ వారి అరటి మొక్కల ల్యాబ్ ను ఎమ్మెల్యే సునీత సందర్శించారు. అరటి మొక్కలను తయారుచేసే విధానాన్ని, అది రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుందన్న అంశాల గురించి తెలుసుకున్నారు. ఇజ్రాయిల్ నుంచి దిగుమతి చేసుకున్న వాటితో ఇక్కడ అరటి మొక్కలు తయారు చేస్తున్నట్టు ఎలైట్ ఛైర్మన్ రాఘవేంద్ర తెలిపారు. మొత్తం 8రకాల అరటి మొక్కలను ఇక్కడ తయారు చేసి 10నెలల పాటు పెంచుతామని, ఆ





తర్వాత నర్సరీలో మూడు నెలల పాటు పెంచి, ఒక సంవత్సరానికి సుమారు 30లక్షల వరకు అరటి మొక్కలను రైతులకు అందిస్తామని తెలిపారు. అరటి మొక్కలు తయారీ విధానాన్ని ఆమె ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో ఉన్న పారిశ్రామిక వేత్తలతో ఆమె సమావేశమయ్యారు. ప్రస్తుతం ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో ఉన్న పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మొత్తం 50ఎకరాల్లో ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఉండగా.. ఇందులో 26.6ఎకరాలు వినియోగంలో ఉందన్నారు. 319 ప్లాట్లు వేశారని.. 239ప్లాట్లు వినియోగిస్తున్నట్టు తెలిపారు. 18యూనిట్లు ఇప్పటికే నడుస్తున్నాయని.. మరికొన్ని యూనిట్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అయితే ఇక్కడ 30మంది పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు నడిపేందుకు రకరకాల సమస్యలు ఉన్నట్టు చెప్పారు. ఇందులో ప్రధానంగా నీరు, విద్యుత్ సమస్యలు ఉన్నట్టు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం పరిశ్రమలకు అవసరమైన నీరును బోర్ల ద్వారా తీసుకుంటున్నామన్నారు. అయితే భూగర్భజలాలు తగ్గిపోవడంతో నీటి సమస్య ఉత్పన్నమవుతోందన్నారు. గొందిరెడ్డిపల్లి చెరువుకు పూర్తి స్థాయిలో నీరు వస్తే.. భూగర్భజలాలు పెరగడంతో పాటు.. పైప్ లైన్ వేసుకోవచ్చన్నారు. మరోవైపు ప్రస్తుతం ఉన్న విద్యుత్ లైన్ల ద్వారా సరఫరా అయ్యే విద్యుత్ ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. తరచూ పవర్ కట్, లో ఓల్టేజి సమస్య వస్తోందన్నారు. దీని వలన పరిశ్రమలు పూర్తి స్థాయిలో నడవటం లేదన్నారు. అందుకే ఇక్కడ సబ్ స్టేషన్ నిర్మాణం చేపడితే మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) ఆమోదం గత సంవత్సరం నుంచి పెండింగ్ లో ఉందని.. పంచాయతీ రాజ్ విభాగంలో ఈ ఫైల్ ఉందని తెలిపారు. దీనిని త్వరగా పూర్తి చేస్తే.. మాకు సొంతంగా హక్కులు వస్తాయన్నారు. గతంలో టైటిల్ డీడ్ల డిపాజిట్పై చెల్లించాల్సిన స్టాంప్ డ్యూటీ వెయ్యి రూపాయలు మాత్రమే ఉండేది. కానీ ఇప్పుడు ప్రభుత్వం నుంచి ఆదేశాలు కానీ, జీఓ లేనప్పటికీ.. రిజిస్ట్రేషన్ శాఖ అధికంగా ఫీజు వసూళ్లు చేస్తోందన్నారు. దీనిపై స్పష్టమైన ఆదేశాలు వచ్చేలా చూడాలన్నారు. మరోవైపు రామినేపల్లి గ్రామం నుంచి ఇండిస్ట్రియల్ ఎస్టేట్ వరకు 80 అడుగుల అప్రోచ్ రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న రోడ్డు చాలా చిన్నదిగా ఉండటం వలన రవాణాకు ఇబ్బంది ఏర్పడుతోందన్నారు. వీటిన్నింటిపై ఎమ్మెల్యే సునీత సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కొత్తగా మరో ఇండస్ట్రియల్ పార్కు వచ్చేలా చూస్తామన్నారు. అయితే ఇక్కడ ఏర్పాటు చేస్తున్న యూనిట్స్ లో స్థానికులకే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు..

# భూముల క్రమబద్ధీకరణకు ఇలా దరఖాస్తు చేసుకోండి.

-రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సిసిఎల్ఎ ఛీఫ్ కమీషనర్ జి.జయ లక్ష్మి.

-మీసేవ, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తుల స్వీకరణకు రంగం సిద్ధం.

-వేగంగా, ప్రామాణికమైన విధానాన్ని అందుబాటులోకి తెచ్చిన రెవిన్యూ యంత్రాంగం.

అనంతపురం : రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎంతోమంది నిరు పేదలకు లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఈజీగా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు అవకాశం దక్కింది. ఈ పథకానికి సంబంధించి మీ సేవ కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకునే విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సిసిఎల్ఎ ఛీఫ్ కమీషనర్ జి.జయ లక్ష్మి తెలిపారు. జిఓ నెంబర్ 30ని అనుసరించి ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం 2025 పేరిట భూముల క్రమబద్ధీకరణ చేపడతామని, ఈ సంవత్సరం డిసెంబరు 31 వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే జారీ చేస్తామన్నారు. క్రమబద్ధీకరణకు మేరకు లబ్ధిదారులకు పట్టా, కన్వేయన్స్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు జారీ చేస్తామని ఛీఫ్ కమీషనర్ వివరించారు. తమ పూర్తి వివరాలను నిర్ధశించిన ధృవీకరణ పత్రాలతో మీసేవ ద్వారా అప్ లోడ్ చేయవలసి ఉంటుందన్నారు.



2019 అక్టోబరు 15ను ప్రమాణిక తేదీగా తీసుకుని ఆతేదీ కంటే ముందు ఆక్రమణలలో ఉన్న భూములను నిబంధనలు అనుసరించి క్రమబద్ధీకరిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు ఆదేశాల మేరకు సిసిఎల్ఎ అధికారులు అత్యంత వేగంగా, ప్రామాణిక మైన దరఖాస్తు విధానాన్ని మీసేవ ద్వారా అందుబాటులోకి తీసుకు వచ్చారు. 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజు సైతం చెల్లించక్కర్లేదని తెలిపారు. దారిద్రరేఖకు దిగువను ఉండి 151 నుండి 300 గజాల లోపు అక్రమణలకు బేసిక్ ధరలో 15 శాతం, రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం చెల్లించాలి. దారిద్రరేఖకు ఎగువన ఉన్న వారు పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. 300 నుండి 450 గజాల పరిధిలో బిపిఎల్ కుటుంబాల వారు వందశాతం బేసిక్ ధర, 50 శాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. ఇదే విభాగంలో దారిద్రరేఖకు ఎగువన ఉన్న వారు 200శాతం బేసిక్ ధర, పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు కట్టవలసి ఉంటుంది. 450 గజాలకు మించిన అక్రమణలో ఎవరు ఉన్నప్పటికీ బేసిక్ ధరకు ఐదు రెట్లు, వందశాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి క్రమబద్ధీ కరించుకోవలసి ఉంటుంది. అందుకు సిద్దంగా లేకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. లే అవుట్ స్థలాలు, కాలువలు, నదీ ప్రవాహ గట్లు, మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్లో నిర్దేశిత స్థలాలు, జలవనరులకు సంబంధించిన స్థలాల్లో క్రమబద్ధీకరణ చేయబోరన్నారు. లబ్ధిదారులు, కుటుంబసభ్యులు ఐటీ చెల్లింపుదారై ఉండకూడదని, నాలుగు చక్రాలు వాహనం ఉండకూడదని జయలక్ష్మి స్పష్టం చేసారు. గరిష్ఠంగా గ్రామాల్లో నెలకు రూ. 10,000, పట్టణాల్లో నెలకు రూ.14,000 ఆదాయం ఉన్నవారు దీనికి అర్హులుగా నిర్ణయించగా, నెలకు రూ.300లోపు విద్యుత్తు ఛార్జీల చెల్లింపు ఉండాలన్నారు. మెట్ట, మాగాణి కింద కలిపి 10 ఎకరాలకు మించకూడదు. ఆర్‌సీసీ రూఫ్/ఆస్‌బెస్టాస్ రూఫ్‌తో ఇటుక గోడలతో నిర్మాణాన్ని పరిగణన లోకి తీసుకుంటామని జయలక్ష్మి వివరించారు. ఆస్తిపన్ను చెల్లింపు, విద్యుత్తు బిల్లు, వాటర్ బిల్లులను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఇప్పటికే స్వీకరించి, పెండింగులో ఉన్న దరఖాస్తులనూ పరిగణనలోకి తీసుకుంటామని, రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్ల పర్యవేక్షణలో గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది ఆక్రమణలు జరిగిన ప్రాంతాలు పరిశీస్తారన్నారు. అనంతరం అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాను గ్రామ,వార్డు కార్యాలయాల్లో ప్రదర్శిస్తారని, అభ్యంతరాలు స్వీకరించి తహసీల్దార్లు తుది జాబితాను సబ్‌కలెక్టర్, ఆర్‌డీఓకు పంపిస్తారన్నారు. సబ్ డివిజన్ లెవెల్ అప్రూవల్ కమిటీ ప్రకటించిన అర్హుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే జాయింట్ కలెక్టర్‌కు 30 రోజుల్లోగా అప్పీలు చేసుకోవచ్చన్నారు. అర్హుల జాబితా ఖరారైన తర్వాత ఆ వివరాలను తహసీల్దార్లు ఆ ప్రాంత సబ్-రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్లకు పంపుతారని, చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జయలక్ష్మి కోరారు.

## శ్రీ బాలాజీ ఎంబీఏ కళాశాలలో ప్రాంగణ నియామకాలు.

అనంతపురం : అనంతపురం,స్థానిక రుద్రం పాటలో గల శ్రీ బాలాజ ఎంబీఏ కళాశాలలో 11వ తేది అనగా మంగళవారము రోజున 'డి,మార్ట్ అనే బహుళజాతీయ కంపెనీ హైదరాబాదు వారిచే ప్రాంగణ నియామకాలు నిర్వహించబడును. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.సుబ్బారావు మాట్లాడుతూ "ఈ ప్రాంగణ నియామకాలకు ఎంబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అర్హులని, ఇందులో కూడా ఫైనాన్స్, హెచ్ ఆర్ మరియు మార్కెటింగ్ తప్పకుండా కలిగి ఉండవలెనని, ఈ ప్రాంగణ నియామకాలకు విద్యార్థులు తమ బయోడేటా తో పాటు ఒక పాస్ పోర్ట్ ఫొటో తో ఉదయం 7 గంటలకు శ్రీ బాలాజీ పీజీ కాలేజ్ ఎంబీఏ కళాశాల కు హజరు కావలెనని వ్రాత పరిక్ష మరియు మౌఖిక పరిక్ష ద్వారా ఎంపిక చేయబడతారని, ఎంపిక కాబడిన వారు హైదరాబాద్ కేంద్రంగా డీమార్ట్ నందు హెచ్ ఆర్ మేనేజర్ గా నియమింపబడతారని , వార్షిక వేతనం 3 లక్షల వరకు ఉంటుందని తెలుపుతూ విధ్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు.

## కామసముద్రం లో పులి పులి పిల్లలను చూసి భయపడుతున్న రైతులు

లింగాల :లింగాల మండలంలోని కామసముద్రం గ్రామంలో శనివారం 1:00 సమయంలో పులి కనిపించినట్టు కామసముద్రం గ్రామస్తులు తెలియజేశారు. కామసముద్రం గ్రామంలో ఉత్తర దిశగా బలపనూరు గ్రామం నుండి ఇమకుంట్ల వెళ్లే దారిలో గరుగు మీద కనిపించినట్టు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులకు సింహాద్రిపురం నుండి కామసముద్రం వస్తున్న ఒక తెల్లవాయిల వ్యాపారస్తుడు బండి ఆపి చూసినట్టు అక్కడున్న రైతులతో అదిగో ఒకటి పెద్దపులి, రెండు పులిపిల్లలు, పోతున్నాయని అక్కడ ఉన్న రైతులతో చూపించినట్టు, వీరు కమటం,సుబ్బారెడ్డి, ఆది నారాయణ, రాజు, రైతుల అన్నారు . అదే గ్రామానికి చెందిన రామాంజల్ రెడ్డి ఫారెస్ట్ వారికి ఫోన్ చేసి కామసముద్రం గ్రామంలో పులి సంచరిస్తున్నట్టు ఫారెస్ట్ వారికి తెలియజేశారు. వారు సాయంకాలము వచ్చి ఇక్కడ అరటి తోటలు మాత్రం చూసి వెళ్లారు. ఫారెస్ట్ ఆఫీసర్ మహబూబ్ బాషా మాట్లాడుతూ ఇక్కడ పులి పులి అడుగుజాడలు లేవని ఆయన అన్నారు.కామసముద్రం రైతు రామాంజనేయులు మాట్లాడుతూ అక్కడ ఎక్కువగా అరటి తోటలో ఉన్నందున ఉదయం నుండి సాయంత్రం వరకు రైతులందరూ ఆ తోటలలో పనులు చేసుకుంటూ ఉంటారు. ఈ పులులు కనిపించడం వల్ల ఆ తోటల లోకి రైతులు వెళ్లాలన్న భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. ఆ ఫారెస్ట్ అధికారులుతో అరటి తోటలలో పులి అడుగులు ఉంటాయి చూడండి సార్ అంటున్న వారు మాత్రం ఆ అరటి తోటలోకి మాత్రం వారు వెళ్లారు కానీ మీరు రైతులు వెళ్ళండి అంటున్నారు. ఫారెస్ట్ ఆఫీసర్లు మాత్రం ఇంత నిర్లక్ష్యం వివరిస్తున్నారు. అలాగే గత వారం కిందట బలపనూరులో పులి పిల్లలు కనిపించాయని రైతులు అన్నారు అదే రెండు మూడు రోజుల క్రితం రామాపురం గ్రామంలో పందుల దాడి ఎక్కువైందని రైతులు తోటకు కరెంటు పెడితే అక్కడ పులి కరెంటు తీగ తగులుకొని చనిపోయి రైతులు ఆ పులిని పాతి పెట్టారని మళ్లీ పోలీస్ అధికారులు ఆ పులిని బయటికి తీసి ఆ రైతు మీద కేసు నమోదు చేసినట్టు తెలిసిన విషయమే ఇలా కరెంటు పెట్టి చనిపోయిన రైతుపై కేసు పెడతారు. ఇలా పులి కనిపించింది అని చెప్పినా ఏ అధికారి చూసిచూన్నట్టు వెళ్తున్నారు. కానీ ఒక రైతైన పులి నోట్లో పడితే కానీ రైతుల కష్టాలు అధికారులకు తెలియదు ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు, అటవీ అధికారులు, పోలీస్ అధికారులు, నిర్లక్ష్యం వహించి ఈ ప్రాంతాలలో ఎక్కడ ఉన్నా ఆ పులి పులి పిల్లలు పట్టుకొని బంధించాలని గ్రామస్తులు కోరుతున్నారని రామానుజన్ రెడ్డి తెలిపారు.

## విద్యార్థిని అభినందించుటకు లండన్ నుంచి విచ్చేసిన సమాజ సేవకురాలు...



కనేకల్ : కనేకల్ ప్రపంచాన్ని మార్చాలంటే శక్తివంతమైన ఆయుధం చదువు ఒక్కటే అనే నినాదంతో ప్రోత్సహిస్తూ కనేకల్ మండలం పరిధిలో ఉన్న అంబాపురం గ్రామంలో హనుమక్క వైఫ్ ఆఫ్ తిమ్మప్ప గారి ద్వితీయ పుత్రిక జే అరుంధతి డిగ్రీ బికామ్ చదువుతున్నది. మరియు కంప్యూటర్ అప్లికేషన్ ,అను విద్యార్థిని అభినందించుటకు మరియు ఉన్నత విద్యను ప్రోత్సహించి కుటుంబ బాగోగులను అడిగి తెలుసుకోవడానికి లండన్ నుండి విచ్చేసిన సమాజాసేవకురాలు ,సదా ఫౌండేషన్ మెంటార్, లతా బాలకృష్ణన్ మేడం ని సహృదయభావంతో స్వాగతించిన విద్యార్థి జే అరుంధతి కుటుంబ సభ్యులు మరియు కనేకల్ మండలం మాజీ జడ్పీటీసీ కెరటాల మల్లేష్ , మరియు యర్రగుంట రంగనాథ్ , ఈ కార్యక్రమంలో అంబాపురం గ్రామ ప్రజలు మరియు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి తో నేషనల్ హై వే అధికారులు చర్చించారు.



శింగనమల : అనంతపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి తో సమావేశం అయ్యారు.గత నెల రోజుల క్రితం ఎమ్మెల్యే బండారు శ్రావణి శింగనమల మరవకొమ్మ రోడ్డు కనుమరుగు గాకుండా చూడాలని జిల్లా కలెక్టర్, హై అధికారులు తో కలిసి,పర్యటించారు.ఈ నేపథ్యంలో హైవే అధికారులు స్పందించి, ఎమ్మెల్యే బండారు శ్రావణి తో సమావేశం



అయ్యారు. శింగనమల మరవకొమ్మ రోడ్డు కు అనుసంధానం చేసే క్రమంలో హైవే రోడ్డు లో అండర్ పాస్ రోడ్డు ఏర్పాటు గురించి చర్చించి, పై అధికారులు కు ప్రతిపాదనలు పంపుతున్నట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణి కి తెలిపారు.

## శ్రీ బాలాజీ ఎంబీఏ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

**స్థానిక రుద్రం పాటలో గల శ్రీ బాలాజ కళాశాలలో 11వ తేది అనగా మంగళవారము రోజున మార్ట్ అనే బహుళజాతీయ కంపెనీ హైదరాబాదు వారిచే ప్రాంగణ నియామకాలు నిర్వహించబడును.**

అనంతపురం రూరల్, : ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.సుబ్బారావు మాట్లాడుతూ "ఈ ప్రాంగణ




నియామకాలకు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అర్హులని, ఇందులో కూడా ఫైనాన్స్, హెచ్ ఆర్ మరియు మార్కెటింగ్ తప్పకుండా కలిగి ఉండవలెనని, ఈ ప్రాంగణ నియామకాలకు విద్యార్థులు తమ బయోడేటా తో పాటు ఒక పాస్ పోర్ట్ ఫొటో తో ఉదయం 7 గంటలకు శ్రీ బాలాజీ పీజీ కాలేజ్ ఎంబీఏ కళాశాల కు హజరు కావలెనని వ్రాత పరిక్ష మరియు మౌఖిక పరిక్ష ద్వారా ఎంపిక చేయబడతారని, ఎంపిక కాబడిన వారు హైదరాబాద్ కేంద్రంగా డీమార్ట్ నందు హెచ్ ఆర్ మేనేజర్ గా నియమింపబడతారని , వార్షిక వేతనం 3 లక్షల వరకు ఉంటుందని తెలుపుతూ విధ్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

## మహాన్యూస్ ఛానల్ నూతన భవనం ప్రారంభోత్సవానికి హాజరు.



అనంతపురం : హైదరాబాద్ లో మహాన్యూస్ ఛానల్ నూతన భవనం శంకుస్థాపన కార్యక్రమంలో శనివారం రోజున పాల్గొన్నారు.విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని) అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుబాటి వెంకట ప్రసాద్ తో కలిసి కాసేపు ముచ్చటించాను. మహాన్యూస్ ఛానల్ అధినేత మారెళ్ల వంశీకృష్ణ కి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. నిర్భయంగా, విశ్వసనీయమైన సమాచారంతో సమాజహితం కోసం పనిచేయాలని కోరాను.

# శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణస్వామి రాతి దేవస్థానంలో భీష్మ ఏకాదశి హోమం

## డాక్టర్: రమణ

కసాపురం, : అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం, కసాపురం, ఆలయ అర్చకులు రాకేష్ స్వామి చెన్నకేశవ స్వామి మాట్లాడుతూ స్వప్న నర్సింగ్ హోమ్ డాక్టర్ రమణ మేడం భీష్మ హోమం చేయడం వారి పూర్వజన్మ సుకృతం వారికి విశేషమైన పుణ్యఫలాలు లభిస్తాయి అన్నారు మహాభారతంలో సంతన మహారాజు పుత్రుడు భీష్ముడు పూర్వ నామము దేవామృతుడు భారతంలో ఒక ప్రధానమైన శక్తివంతమైన వ్యక్తి ఆ జన్మ బ్రహ్మచారి అయిన భీష్ముడు అంతే కాలంలో ఈ విష్ణు సహస్రనామం బోధించాడు ఇంద్రుడు విష్ణుమూర్తి యొక్క అనుగ్రహంతోనే రాక్షసులపై విజయాన్ని







సాధించాడు తన పట్ల భక్తిని గ్రహించిన శ్రీకృష్ణుడు ఆయన పై కల అభిమానంతో ఈ ఏకాదశికి భీష్మ ఏకాదశిగా నామకరణం చేశారు ఈ రోజున అతనిని పూజించిన వారికి ఏకాదశి హోమాలు వత్తాన్ని ఆచరించిన వారికి విశేషమైన పుణ్యఫలాలు లభిస్తాయని అన్నారు

అనంతరం డాక్టర్ రమణ మాట్లాడుతూ మన ప్రాంతంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం రావడమే మనం చేసుకున్న అదృష్టంగా భావిస్తూ గుడి నిర్మాణం నుండి స్వామివారి సేవకు రావడం జరుగుతుంది అని ఈరోజు భీష్మ ఏకాదశి హోమం చేయడం మా మనసుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు ఇలాంటి దేవస్థానం నిర్మించి

**మహా పుణ్యకార్యమైన**



నిత్య అన్న ప్రసాద వితరణ చేయడం ఆలయ కర్త అయినటువంటి తలారి శకుంతలమ్మ పరశురాముడు ఆదర్శ దంపతులు అభినందనీయులని అన్నారు పరశురాముడు మాట్లాడుతూ ఐదు రోజులు ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా12.2.25 బుధవారం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఉ.9 గం.లకుమహా సుదర్శన హోమం అన్న ప్రసాదాలు సా.4.గంటలకు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణం 5 30 ని.లకు గరుడ వాహనంలో స్వామి అమ్మవార్ల గ్రామ రథోత్సవం మహా వైభవంగా జరుగును సమయాభావం వలన అందరిని కలవలేకపోయాము అందరూ తప్పక రావాలని అందరికీ ఇదే మా ఆహ్వానంగా భావించి రావాలని కోరుచూ ప్రతి రోజు నిత్య అన్న ప్రసాద వితరణ జరుగును ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ అధ్యక్ష కార్యదర్శులు నిత్య అన్న ప్రసాద సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రితో కలిసి ఎమ్మెల్యే కుమారుడి వివాహానికి హాజరు..



అనంతపురం : హైదరాబాద్ లోని ఫిల్మ్ నగర్ లో జరిగిన అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి గారి కుమారుడి వివాహానికి ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు తో కలిసి,నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహానికి అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటప్రసాద్ కూడా హాజరయ్యారు.

## ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలల కాలంలో 34 ప్రాజెక్టుల ద్వారా రూ.. 6,78,345 కోట్ల పెట్టుబడులు రాబడులు.




అమరావతి, : కూటమి ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల కాలంలో సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ కృషితో 34 ప్రాజెక్టులు ద్వారా 6,78,345 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 4,28,705 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

## ఎనిమిది నెలలోనే మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే



ఆత్మకూరు, :ఆత్మకూరు మండల పరిధిలో కళ్యాణదుర్గం మెయిన్ రోడ్ నుంచి తలుపూరు గ్రామానికి తారు రోడ్డు వేయాలని ప్రజలు ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చిన మాజీ మంత్రివర్యులు పరిటాల సునీతమ్మకు అప్పట్లో విన్నవిం చుకున్నారు.తారు రోడ్డు వేసే మీ ఊరికి వస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చింది. అందులో భాగంగా కూటమి ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలలోనే కళ్యాణదుర్గం రోడ్ నుంచి తలుపూరు వరకు రు 1 కోటీ 20 లక్షలు తో తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేయించారు. దీనితో అనంతపురం చేరుకోవడానికి మార్గం సుగమయింది. ఇంతకు మునుపు రహదారి సరిగా లేనందున తలుపూరు నుంచి ఒడ్డుపల్లి వచ్చి అనంతపురం వెళ్లేవారు. ఇప్పుడు ఆ సమస్య తీరిందని ఎన్నో ఏళ్ల నుంచి తారు రోడ్డు కావాలని ఎవరిని అడిగినా పట్టించుకోలేదని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రత్యేక చొరవ చూపించిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం రోజు మండల కన్వీనర్ శ్రీనివాసులు హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ బాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు మల్లారెడ్డి నాయకుడు విశ్వనాథ్ రెడ్డి. ఓబులేసు తదితరులు రోడ్డును పరిశీలించారు త్వరలోనే మాజీ మంత్రి చేత రోడ్డు ప్రారంభిస్తామన్నారు. తా రోడ్డు వేయించినందుకు మాజీ మంత్రి పరిటాల సునీతమ్మకు తలుపూరు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

## ప్రజా సమస్యల పరిష్కారం దిశగా..టీడీపీ గ్రీవెన్స్

ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో ఫిర్యాదుల స్వీకరణ

అర్బన్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ కు దాదాపు 30అర్జీలు

రోడ్లు, డ్రైనేజీలు, చెత్త, ఇళ్ల పట్టాలపై అర్జీలు

ప్రతి సమస్యను ఎమ్మెల్యే దగ్గుపాటి పరిష్కరిస్తారన్న నాయకులు



అనంతపురం అర్బన్, : ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం తెలుగుదేశం పార్టీ గ్రీవెన్స్ సాగింది. ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశాల మేరకు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనలతో అర్బన్ టీడీపీ కార్యాలయంలో శనివారం గ్రీవెన్స్ నిర్వహించారు. రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీ నరసింహులు, పరమేశ్వర్, కొండన్న టిడిపి నాయకులు అర్జీలను స్వీకరించారు. నగరంలోని వివిధ కాలనీల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను చెప్పుకున్నారు. కొన్నింటిపై అర్జీలు సమర్పించారు. ముఖ్యంగా రోడ్డు సరిగ్గా లేదని, చెత్త ఎత్తడం లేదని, డ్రైనేజీలు తీయడం లేదని ఇళ్ల పట్టాలు కావాలని ఇలా పలు రకాల సమస్యలపై అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ డైరెక్టర్లు, టీడీపీ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు ఈ గ్రీవెన్స్ నిర్వహించినట్టు చెప్పారు. ప్రజలు నుంచి వచ్చిన ప్రతి సమస్యను నోట్ చేసుకున్నామని వీటిన్నింటినీ ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టికి తీసుకెళ్తామన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే, అధికారుల సహకారంతో పరిష్కారం చూపిస్తామని వారు స్పష్టం చేశారు. అర్బన్ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఇది మంచి వేదికవుతుందని ఆశాభావం వ్యక్తం



చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, ఈడిగ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా పి హెచ్ పి ఎస్, ప్రజాసేన హక్కుల పోరాట సమితి 8వ ఆవిర్భావ దినోత్సవం.




అనంతపురం : అనంతపురం ప్రెస్ క్లబ్ నందు ఆల్ ఇండియా పి హెచ్ పి ఎస్,ప్రజాసేన హక్కుల పోరాట సమితి 8వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటూ ఉద్యమ నమస్కారాలతో ఆల్ ఇండియా,పి హెచ్ పి ఎస్ ప్రజాసేన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకడు,జాతీయ అధ్యక్షులు మన్నె పాకుల మాధవ్ మాట్లాడుతూ సమాజంలో ఎక్కడ చూసినా అన్యాయాలు అక్రమాలు జరుగుతున్నాయి మహిళలపై దాడులు జరుగుతున్నాయి పేదవారి భూములు లాక్కుంటున్నారు పేద విద్యార్థులుకు గవర్నమెంట్ హాస్టల్లో పురుగుల అన్నం పెడుతున్నారు. గవర్నమెంట్ హాస్టల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు స్కూళ్లు ప్రవేట్ కాలేజీల్లో అధిక పేజీలు వసూలు చేస్తూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తు ఆత్మహత్యలకు కారణం అవుతున్న ప్రవేట్ యాజమాన్యం సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్వో ఆఫీసుల్లో పేద రైతులకు 40 నుంచి 50 వేల రూపాయలు తీసుకొని పాస్బుక్కులు చేస్తున్నారు. డిఫారం పట్టాలు ఇండ్ల పట్టాలు చేస్తున్నారు ప్రజలు కట్టే పన్ను




ద్వారా జీతాలు తీసుకుంటూ ఆ ప్రజలకే పని చేయకపోవడం చాలా బాధాకరమని మండిపడ్డారు ప్రైవేట్ హాస్పిటల్ లో అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ ఆత్మహత్యలకు కారణం అవుతున్న ప్రైవేట్ హాస్పిటల్స్ అన్ని సీజ్ చేయాలి.గవర్నమెంట్ హాస్పిటల్ లో కూడా సరైన వైద్యం అందించలేకపోతున్నారు వాళ్ళందర్నీ పూర్తిగా సస్పెండ్ చేయాలని డిమాండ్. గవర్నమెంట్ హాస్పిటల్లో నర్సులు



డాక్టర్లు టాబ్లెట్లు మందులు అమ్ముకుంటున్నారని వాదనలు వినిపిస్తున్నాయి.వారిపై చర్యలు తీసుకోవాలని ఏ అధికారైన ప్రజలకు అందుబాటులో ఉండాలి లేకపోతే భారీ స్థాయిలో ఉద్యమించడానికి ఆల్ ఇండియా ప్రజాసేన హక్కుల పోరాట సమితి నాయకత్వం పని చేస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైట్ ఫర్ రైట్స్ అధ్యక్షులు కేపీ రాజు శంకర్ రెడ్డి ఎన్ కే సి, సేవా సమితి కమల్నాథ్ పరిమళ రాజు ఎస్సీ జన సంఘం అధ్యక్షులు కుల్లాయప్ప రజక సంఘం అధ్యక్షులు శ్రీరాములు భారతీయ భీమసేన అధ్యక్షులు రామాంజనేయులు ప్రజాబలం చందు నాయక్ మైనార్టీ అధ్యక్షులు ఐఎంఎం భాష ఎస్సీ సంక్షేమ సంఘం అధ్యక్షులు స్వాములు రాజగోపాల్ సామాజిక కార్యకర్త జాకీర్ హుస్సేన్ షబ్బీర్ ముస్లింల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు షేక్ నిజం ముస్లింల ఐక్యవేదిక రాష్ట్ర ఇన్చార్జులు రియాజ్ బిరాక ఆశ్రమం ఫౌండర్ రాము నదీపు దేవా అమ్మ ఆర్గనైజేషన్ ముక్తి ఆర్ గన్నపల్లి జయరాం నార్పల కార్యదర్శి రాజశేఖర్ వన్నూరప్ప పూలకుంట రమేష్ ఆల్ ఇండియా పి హెచ్ పి ఎస్, నాలుగు జిల్లాల అధ్యక్షులు సాకే నాగరాజ్ రెండు జిల్లాల ఇన్చార్జి అశోక్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంజి నల్లప్ప జెసిపి రాజు నగర గౌరవ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి నగర ప్రధాన కార్యదర్శి జగదీష్ నాయుడు మంత్రి సమాచారం అధ్యక్షులు లాలూ నాయక్ కుమారస్వామి ప్రశాంత్ బైక్ రెడ్డి జగదీష్ కొంచెపు అంజి నాగ మైనార్టీ బిల్లా ఇన్చార్జిలు సల్లావుద్దీన్ బాబా ఫక్రుద్దీన్ శేషు బాలాజీ నవి ట్రాన్స్పోర్ట్ రామాంజి రాజు పూజారప్ప ఓబులేష్ బికేస్ గంగన్న మాధవ రంగయ్య పాల్గొన్నారు.

## వైద్య పరీక్షలకు విచ్చేసిన గర్భవతులకు భోజనం ఏర్పాటు.





శింగనమల : సింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు శనివారం వైద్య పరీక్షలకు విచ్చేసిన గర్భవతులకు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సూచన మేరకు బీసీ హాస్టల్ వార్డెన్ మస్తాన్. సాయి భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ్ కుమార్. వైద్య సిబ్బంది దివ్య. శైలజ. టిడిపి నాయకులు సి వెంకటేశు. శంకర్. విజయ్. చిన్న లింగన్న. ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కీ.శే. బండారు నారాయణస్వామి కి నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారు శ్రావణి.



శింగనమల,: టీడీపీ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్ తాత కీ.శే. బండారు నారాయణ స్వామి గారి 19వ వర్ధంతి సందర్భంగా బుక్కరాయసముద్రం మండలం, సిద్దరాంపురం గ్రామంలోని వారి సమాధి కి కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి ఘనంగా నివాళులర్పించి ఆయన ఆశీస్సులు పొందార.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా అధ్యక్షుడు,వెంకటశివుడు యాదవ్



అనంతపురం : విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని తెలుగుదేశం పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా అనంతపురము జిల్లాలో టీడీపీ సభ్యత్వలలో టాప్ 5 లో నిలిచింది అని సీఎం జిల్లా అధ్యక్షులు శివుడు యాదవ్ ని అభినందించారు,రానున్న మాసం లో ఏర్పాటు చేయబోయే పార్టీ కొత్త కమిటీ లలో యువత కు గ్రామ స్థాయి నుండి ప్రాధాన్యత కల్పించాలని,పార్టీ లోను -ప్రభుత్వం లోను కొత్త గా నియమించే పదవులలో ఆచి తూచి పదవులను నియమించాలని,ముఖ్యం గా త్వరలో వ్యవసాయ మార్కెట్ కమిటీ లలో,ప్రసిద్ద దేవాలయాల కమిటీ లను స్థానిక ఎమ్మెల్యే లను సమన్వయం చేసుకోని,పార్టీ ప్రజల కు మంచి చేసే విషయం లో అధికారులతో పనులు చూపించే భాద్యత ను పార్టీ అధ్యక్షులు గా తీసుకోని 2029 లో పార్టీ ని అధికారం లోకి తీసుకు రావటమే,ద్యేయం గా ముందు కు పోవాలని,భవిష్యత్ లో మీ రాజకీయ ఎదుగుదల కు నేను హామీ ఇస్తున్నానని,మీరు ఎప్పుడైనా నన్ను కలువొచ్చు అని భరోసానిచ్చారు అని,జిల్లా అధ్యక్షులు తెలిపారు.

# ఐటీ కంపెనీ బంపరాఫర్: ఉద్యోగులకు రూ.14.5 కోట్ల బోనస్




దేశంలోని చాలా దిగ్గజ కంపెనీలు భారీ లాభాలను పొందినప్పటికీ.. ఉద్యోగులను తొలగించడం, జీతాలు పెంచక పోవడం వంటివి చేస్తుంటాయి. ఇలాంటి ఘటనలు గతంలో కోకొల్లలు. అయితే తాజాగా కోయంబత్తూరుకు చెందిన ఓ కంపెనీ మాత్రం తన ఉద్యోగులకు ఏకంగా రూ.14.5 కోట్ల బోనస్ ప్రకటించింది. దీని గురించి మరిన్ని వివరాలు ఇక్కడ తెలుసుకుందాం.కోయంబత్తూరుకు చెందిన 'కోవై.కో' అనే కంపెనీ.. సంస్థలో మూడేళ్ళుగా పనిచేస్తున్న 140 మంది ఉద్యోగులకు 'టుగెదర్ వి గ్రో' చొరవ కింద రూ.14.5 కోట్లు విరాళం ప్రకటించింది. ఈ బోనస్‌ను డిసెంబర్ 31, 2022 నాటికి కంపెనీలో మూడు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన వారికి పంపిణీ చేయనున్నట్లు సమాచారం. మూడేళ్లు పూర్తి చేసిన ఉద్యోగులు వారి వార్షిక జీతంలో 50% బోనస్ పొందుతారు. ఇది వారి కృషి, అంకితభావానికి నిదర్శనం.

ఇప్పటికే మొదటి దశలో 80 మందికి పైగా ఉద్యోగులు ఇప్పటికే వారి జనవరి జీత చెల్లింపులలో భాగంగా బోనస్‌లను అందుకున్నారు. కంపెనీ వృద్ధికి, విజయానికి సహాయపడే ఉద్యోగు లకు సంస్థ పొందిన లాభాలలో వాటా ఇవ్వడం నా కల. అందుకే ఉద్యోగులకు బోనస్‌లు ఇస్తున్నట్లు కోవై.కో వ్యవస్థాపకుడు.. సీఈఓ శరవణ కుమార్ అన్నారు. 2023లో కంపెనీ గణనీయమైన లాభాలను ఆర్జించింది. బెంగళూరుకు చెందిన ఫ్లోయిక్‌ను కొనుగోలు చేసిన తరువాత సంస్థ వేగంగా అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు.ఉద్యోగులకు షేర్ రూపంలో ఇవ్వడం కంటే.. నగదు రూపంలో డబ్బు ఇవ్వడం వల్ల వారి ప్రయోజనాలను ఉపయోగపడుతుంది. బ్యాంక్ లోన్స్ చెల్లించడానికి లేదా ఇతర అవసరాలకు ఈ డబ్బు ఉపయోగపడుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకునే బోనస్‌ను నగదు రూపంలో ఇవ్వాలని నిర్ణయించినట్లు శరవణ కుమార్ పేర్కొన్నారు. కంపెనీ తాము ఊహించినదానికంటే ఎక్కువ బోనస్ ఇచ్చినందులు ఉద్యోగుల ఆనందానికి అవధులు లేకుండా పోతోంది.

# గూగుల్ పేలో ఆటోపే.. సింపుల్‌గా క్యాన్సిల్ చేయండిలా

ఆన్‌లైన్ లావాదేవీలు వచ్చిన తరువాత.. దాదాపు చాలామంది గూగుల్ పే, ఫోన్ పే వంటివి విరివిగా ఉపయోగిస్తున్నారు. సబ్‌స్క్రిప్షన్‌లు, ఈఎంఐ వంటివి చెల్లించడానికి వీటినే వాడేస్తున్నారు. దీనికోసం గూగుల్ పేలోని 'ఆటోపే' సెట్ చేసుకుంటారు. ఇది ఆటోమాటిక్ చెల్లింపులకు ఉపయోగపడుతుంది. అయితే కొంతమంది ఆటోమాటిక్‌గా చెల్లించడానికి ఇష్టపడనప్పుడు 'ఆటోపే క్యాన్సిల్ చేసుకోవచ్చు.

**గూగుల్ పేలో ఆటోపే ఎలా నిలిపివేయాలంటే?**

యాప్ ఓపెన్ చేసిన తరువాత, ఎగువ భాగంలో కుడివైపు కనిపించే మీ ప్రొఫైల్ ఐకాన్ మీద క్లిక్ చేయాలి.ప్రొఫైల్ ఐకాన్ మీద క్లిక్ చేసిన తరువాత ఆటోపే ఆప్షన్స్ కనిపించే వరకు కిందికి స్క్రోల్ చేయాలి.ఆటోపే ఆప్షన్ కనిపించిన తరువాత.. దానిపైన క్లిక్ చేయాలి. క్లిక్ చేసిన తరువాత లైవ్ ట్యాబ్ కింద యాక్టివ్ మ్యాండేట్‌ల జాబితా కనిపిస్తుంది. మీరు తీసివేయాలనుకుంటున్న ఆటోపే మ్యాండేట్‌పై క్లిక్ చేయండి.ఆటోపే క్యాన్సిల్ చేయాలనుకున్నప్పుడు. క్యాన్సిల్ మీద క్లిక్ చేయాలి. ఆ తరువాత యూపీఐ పిన్ నెంబర్ ఎంటర్ చేయాలి.యూపీఐ ఎంటర్ చేయగానే ఆటోపే క్యాన్సిల్ అవుతుంది.

**మళ్ళీ ఆటోపే సెట్ చేసుకోవాలంటే?**

గూగుల్ పేలో మళ్ళీ ఆటోపే సెట్ చేసుకోవాలంటే.. మళ్ళీ యాప్ ఓపెన్ చేసి, ప్రొఫైల్ ఐకాన్ మీద క్లిక్ చేసి.. ఆటోపే ఆప్షన్స్ ఎంచుకోవాలి. ఉదాహరణకు నెట్‌ఫ్లిక్స్ కోసం ఆటోపే ఆదేశాన్ని సెటప్ చేసి, తరువాత దానిని రద్దు చేసి ఉంటే.. మీరు నెట్‌ఫ్లిక్స్‌లో చెల్లింపు పద్ధతిగా మీ యూపీఐ ఐడీని తిరిగి ఎంటర్ చేయాలి. ఆ తరువాత యధావిధిగా ఆటోపే యాక్టివేట్ అవుతుంది.

**ఆటోపే వల్ల ఉపయోగాలు**




బిజీ జీవితంలో అన్నింటిని గుర్తుపెట్టుకోవడం కొంత కష్టమైన పని. ఏదైనా చెల్లింపులు లేదా ఈఎంఐ వంటి చెల్లించడంలో ఆలస్యమైతే జరిమానాలు చెల్లించాల్సి ఉంటుంది. ఇలాంటి జరిమానాల నుంచి తప్పించుకోవడానికి, సమయానికి చెల్లింపులు పూర్తి చేసుకోవడానికి ఆటోపే అనేది బెస్ట్ ఆప్షన్.

# హెూమ్ లోన్ ఈఎంఐలు తగ్గుతాయ్.. ఎలాగంటే

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. 6.50 శాతంగా ఉన్న రెపో రేటును 6.25 శాతానికి తగ్గిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తాజాగా ప్రకటించారు. దీని వలన వడ్డీ రేట్లు, ఈఎంఐలు తగ్గేందుకు ఆస్కారం కలిగింది.2019 అక్టోబర్ 1 తర్వాత మంజూరైన అన్ని రిటైల్ ఫ్లోటింగ్-రేట్ రుణాలు ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్‌తో అనుసంధానమై ఉంటాయి. చాలా సందర్భాలలో ఇదే రెపో రేటుగా ఉంటుంది. కాబట్టి రేటు తగ్గింపు గృహ రుణగ్రహీతలకు నేరుగా ప్రయోజనం చేకూరుస్తుంది. దేశంలోని గృహ రుణాలలో ఎక్కువ భాగం ఫ్లోటింగ్ వడ్డీ రేట్లను కలిగి ఉంటాయి. ఫలితంగా, వడ్డీ భారం, వాటి ఈఎంఐలు తగ్గుతాయి. దీంతో ఇంటి యజమానులకు ఉపశమనం కలిగిస్తుంది.దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఆర్బీఐ రెపో రేటును తగ్గించింది. ఆర్బీఐ చివరిసారిగా 2020 మేలో రేట్లను తగ్గించింది. కోవిడ్-19 మహమ్మారి ప్రభావం నుండి ఆర్థిక వ్యవస్థను రక్షించడానికి అప్పట్లో రెపో రేటును 4 శాతానికి తగ్గించింది. 2022 మే నుండి, పెరుగుతున్న ద్రవ్యోల్బణం,





సరఫరా గొలుసు అంతరాయాలు, ప్రపంచ ధరల పెరుగుదలను ఎదుర్కోవడానికి సెంట్రల్ బ్యాంక్ రెపో రేటును ఏడు సార్లు 6.5 శాతానికి పెంచింది.

**హెూమ్ లోన్ కస్టమర్లకు భారీ ప్రయోజనాలు**

ప్రస్తుత రేట్ల తగ్గింపు వల్ల హెూమ్ లోన్ కస్టమర్లకు ఎంత మేర ప్రయోజనం కలుగుతుందో ఒక ఉదాహరణ ద్వారా ఇప్పుడు చూద్దాం.. ఒక సంవత్సరం క్రితం 9 శాతం వడ్డీ రేటు, 20 సంవత్సరాల కాలపరిమితి (240 నెలలు) తో రూ. 50 లక్షల గృహ రుణాన్ని తీసుకున్నట్లయితే.. నెలవారీ ఈఎంఐ సుమారు రూ. 44,986 ఉంటుంది. రుణ కాలంలో చెల్లించే అసలు, వడ్డీ మొత్తం కలిపి రూ. 58 లక్షలు అవుతుంది.ఇప్పుడు 25 బేసిస్ పాయింట్ల రేటు తగ్గింపుతో గృహ రుణ వడ్డీ రేటు 9 శాతం నుండి 8.75 శాతానికి తగ్గుతుంది. ఫలితంగా అసలు, వడ్డీ మొత్తం చెల్లింపు సుమారు రూ. 53.6 లక్షలకు తగ్గుతుంది. దీని వలన రూ. 4.4 లక్షలు ఆదా అవుతుంది. అలాగే రుణ కాలపరిమితి 230 నెలలకు తగ్గుతుంది. దీని వలన రుణాన్ని 10 నెలల ముందుగానే తిరిగి చెల్లించవచ్చు.

# రెపో రేటు తగ్గించిన ఆర్బీఐ.. లోన్లు తీసుకున్నవారికి గుడ్ న్యూస్



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత మొదటిసారిగా రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో ఇది 6.25 శాతానికి వచ్చింది. ఖర్చులను పెంచడానికి, వృద్ధిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో వ్యక్తిగత పన్ను రేట్లను తగ్గించిన క్రమంలోనే ఈ రేటు తగ్గింపు నిర్ణయం కూడా రావడం గమనార్హం.ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ద్రవ్య విధాన కమిటీ ఫిబ్రవరి 5న మూడు రోజుల సమావేశాన్ని ప్రారంభించింది. శుక్రవారం వడ్డీ రేట్లపై ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రకటన చేశారు. పూర్వ గవర్నర్ శక్తికాంత దాస్ పదవీకాలం ముగిసిన తర్వాత, సంజయ్ మల్హోత్రా గత డిసెంబర్ లో పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇది మొదటి ద్రవ్య విధాన కమిటీ సమావేశం. మార్కెట్లు రేటు తగ్గింపు కోసం ఆసక్తిగా ఎదురుచూశాయి. అందరూ అంచన వేసినట్లుగానే ఆర్బీఐ రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో బెంచ్‌మార్క్ రుణ రేటు ప్రస్తుత 6.5 శాతం నుండి 6.25 శాతానికి తగ్గింది.

**జీడీపీ 6.7%**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రేటు నిర్ణయ ప్యానెల్ 2026 ఆర్థిక సంవత్సరంలో దేశ జీడీపీ వృద్ధిని దాదాపు 6.7%గా అంచనా వేసిందని గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రకటించారు. అలాగే 2026 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణం 4.2% వద్ద కొనసాగుతుందని ఆర్బీఐ ప్యానెల్ అంచనా వేసింది. కొత్త పంటల రాక నేపథ్యంలో ఆహార ద్రవ్యోల్బణం తగ్గుతుందని భావిస్తున్నట్లు ఎంపీసీ నిర్ణయాలను ప్రకటిస్తూ ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు.ఆర్‌బీఐ పూర్వ గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలో జరిగిన మునుపటి ఎంపీసీ సమావేశంలో రెపో రేటులో ఎటువంటి మార్పు చేయకుండా 6.5 శాతంగా యథతథంగా కొనసాగించారు. అయితే, నగదు నిల్వ నిష్పత్తి 50 బేసిస్ పాయింట్లు తగ్గించారు. నగదు ప్రవాహాన్ని పెంచడానికి ఆర్‌బీఐ బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ. 1 ట్రిలియన్లను చొప్పించింది. డిసెంబర్ పాలసీలో కీలకమైన చర్య నగదు నిల్వ నిష్పత్తి 50 బేసిస్ పాయింట్లు తగ్గించడం, బ్యాంకింగ్ వ్యవస్థలోకి రెండు విడతలుగా రూ. 1.16 లక్షల కోట్లు ఇంజెక్ట్ చేయడం.

**రెపో రేటు అంటే..**

రెపో రేటు అంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వాణిజ్య బ్యాంకులకు ఇచ్చే రుణాలపై వసూలు వేసే వడ్డీ రేటు. రెపో రేటు పూర్తి రూపం రీపర్చేజ్ అగ్రిమెంట్ లేదా రీపర్చేజింగ్ ఆప్షన్. బ్యాంకులు అర్హత కలిగిన సెక్యూరిటీలను అమ్మడం ద్వారా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి రుణాలు పొందుతాయి.

# ఆశ్చర్యపరుస్తున్న రతన్ టాటా వీలునామా ఊహించని వ్యక్తికి ఆస్తిలో భారీ వాటా



దేశ పారిశ్రామిక ప్రగతికి ఎనలేని కృషి చేసిన రతన్ టాటా గతేడాది అక్టోబర్‌లో కన్ను మూశారు. కాగా ఇటీవల తెరిచిన రతన్ టాటా వీలునామా చాలా మందిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఎందుకంటే అందులో జంషెడ్‌పూర్‌కు చెందిన ట్రావెల్ రంగ ఎంట్రాప్రెన్యూర్ మోహినీ మోహన్ దత్తా అనే వ్యక్తికి ఆస్తిలో రూ. 500 కోట్లు (రతన్ టాటా మిగిలిన ఆస్తులలో దాదాపు మూడో వంతు) కేటాయించాలనే నిబంధన ఉంది. ఇది టాటా కుటుంబాన్ని మాత్రమే కాకుండా ఆయన సన్నిహితులను కూడా ఆశ్చర్యపరిచింది. ఎందుకంటే మోహినీ మోహన్ దత్తా అనే వ్యక్తి గురించి అంతర్గతంగా కూడా ఎవరికీ పెద్దగా తెలీదు.

**ఎవరీ మోహినీ మోహన్ దత్తా?**

మోహినీ మోహన్ దత్తా జంషెడ్‌పూర్‌లో బాగా స్థిరపడిన వ్యాపారమైన స్టాలియన్ ట్రావెల్ ఏజెన్సీని కలిగి ఉన్న కుటుంబం నుండి వచ్చారు. 2013లో స్టాలియన్ ట్రావెల్ ఏజెన్సీని టాటా గ్రూప్ అనుబంధ సంస్థ అయిన తాజ్ సర్వీసెస్‌తో విలీనం చేశారు. స్టాలియన్‌లో దత్తా కుటుంబానికి 80% వాటా ఉండగా, మిగిలిన 20% వాటా టాటా ఇండస్ట్రీస్ యాజమాన్యంలో ఉంది. మరో విషయం ఏమిటంటే మోహినీ దత్తా థామస్ కుక్ మాజీ అసోసియేట్ కంపెనీ అయిన టీసీ ట్రావెల్ సర్వీసెస్‌కు డైరెక్టర్‌గా కూడా పనిచేశారు.

**టాటా-దత్తా సంబంధం**

మీడియా నివేదికల ప్రకారం.. మోహినీ మోహన్ దత్తా రతన్ టాటాతో దీర్ఘకాల అనుబంధాన్ని కొనసాగించారు. టాటా వ్యక్తిగత లేదా వృత్తిపరమైన సంబంధాల గురించి బహిరంగ చర్చలలో ఆయన పేరు ప్రముఖంగా లేకపోయినా, టాటా కుటుంబంతోపాటు ప్రైవేట్ సర్కిల్‌లోని ఎంపికచేయదగ్గ వ్యక్తులలో మోహినీ మోహన్ దత్తా ఒకరుగా ఉన్నారు.

**వీలునామా సందేహాస్పదం?**

టాటా ట్రస్ట్ మాజీ ఛైర్మన్ రతన్ టాటా మరణం తర్వాత తాజాగా ఈ వీలునామా బయటకు వచ్చింది. ఊహించని విధంగా మోహన్ దత్తాకు రూ.500 కోట్లు కేటాయించడంతో పాటు, మిగిలిన సంపదను ప్రధానంగా దాతృత్వ కార్యక్రమాల కోసం వినియోగించాలని అందులో పేర్కొన్నారు. వీలునామాను అమలు చేసే నలుగురు వ్యక్తులలో (డారియస్ ఖంబటా, మెహ్లి మిస్త్రీతో పాటు) ఉన్న ఆయన సవతి సోదరీమణులు షిరిన్, దినా జజ్జీభోయ్ కూడా తమ వాటాలను దాతృత్వ కార్యక్రమాలకు విరాళంగా ఇవ్వడానికి ఆసక్తిని వ్యక్తం చేశారు.కాగా ఈ పరిణామం గురించి వ్యాఖ్యానించడానికి మోహిన్ దత్తా నిరాకరించారు. అదేవిధంగా వీలునామా అమలు చేసేవారు వారు కూడా ఎటువంటి బహిరంగ ప్రకటనలూ జారీ చేయలేదు. ఆస్తి పంపిణీకి సంబంధించి ఆశ్చర్యకరమైన స్వభావం కారణంగా, ముఖ్యంగా బయటి వ్యక్తికి భారీ ఆస్తి కేటాయింపును పరిగణనలోకి తీసుకుంటే, వీలునామా పరిశీలనకు గురికావచ్చని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

# బంగారం ధరలపై ఊరట.. ఆగిందా.. తగ్గిందా?




దేశంలో ఆగకుండా పెరుగుతున్న బంగారం ధరలు కొనుగోలుదారులకు ఊరట కల్పించాయి. వరుసగా మూడో రోజులుగా దూసుకెళ్లి హ్యాట్రిక్ కొట్టిన పసిడి ధరలు నేడు శాంతించాయి. దేశవ్యాప్తంగా పుత్తడి రేట్లు నిలకడగా కొనసాగుతున్నాయి.బంగారం ధరలు ద్రవ్యోల్బణం, గ్లోబల్ ధరలలో మార్పు, సెంట్రల్ బ్యాంక్ గోల్డ్ రిజర్వ్, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, నగల మార్కెట్‌లతో సహా అనేక అంతర్జాతీయ కారకాలపై ఆధారపడి ఉంటాయి. నేటి బంగారం ధరలు ఏయే ప్రాంతాల్లో ఎలా ఉన్నాయనేది ఈ కథనంలో తెలుసుకుందాం.

**తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు వంటి ప్రాంతాల్లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 79,300, 24 క్యారెట్ల పసిడి రేటు రూ. 86,510 వద్ద ఉన్నాయి.


**ఇతర ప్రాంతాల్లో..**

దేశ రాజధాని ఢిల్లీ ప్రాంతంలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల రేటు రూ.86,660 వద్ద, 22 క్యారెట్ల పసిడి ధర రూ.79,450 వద్ద ఉన్నాయి. చైన్నైలో బంగారం ధరల విషయానికి వస్తే.. ఇక్కడ 22 క్యారెట్ల పసిడి రేటు రూ. 79,300 వద్ద, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 86,510 వద్ద కొనసాగుతున్నాయి. బెంగళూరు, ముంబై ప్రాంతాల్లోనూ ఇవే ధరలు ఉన్నాయి.

**వెండి ధరలు**

దేశవ్యాప్తంగా వెండి ధరల్లో నేడు ఎలాంటి కదలిక లేదు. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి కేజీ ధర రూ.1,07,000 వద్ద, ఢిల్లీలో రూ. 99,500 వద్ద నిలకడగా కొనసాగుతున్నాయి.

# మళ్ళీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



స్వల్ప లాభాల్లో మొదలైన దేశీయ స్టాక్ మార్కెట్లు.. ట్రేడింగ్ ముగిసే సమయానికి మళ్ళీ నష్టాలను చవిచూశాయి. సెన్సెక్స్ 211.41 పాయింట్లు లేదా 0.27 శాతం నష్టంతో 77,846.74 వద్ద, నిఫ్టీ 43.40 పాయింట్లు లేదా 0.18 శాతం నష్టంతో 23,559.95 పాయింట్ల వద్ద నిలిచాయి.టాటా స్టీల్, భారతి ఎయిర్‌టెల్, జేఎస్డబ్ల్యు స్టీల్, ట్రెంట్, హిందాల్కో ఇండస్ట్రీస్ వంటి కంపెనీలు టాప్ గెయినర్స్ జాబితాలో చేరగా.. ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ , ఐటీసీ కంపెనీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్రిటానియా ఇండస్ట్రీస్, అదానీ పోర్ట్స్ వంటి కంపెనీలు నష్టాల జాబితాలో చేరాయి.

**రెపో రేటు తగ్గించిన ఆర్‌బీఐ**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత మొదటిసారిగా రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో ఇది 6.25 శాతానికి వచ్చింది. ఖర్చులను పెంచడానికి, వృద్ధిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో వ్యక్తిగత పన్ను రేట్లను తగ్గించిన క్రమంలోనే ఈ రేటు తగ్గింపు నిర్ణయం కూడా రావడం గమనార్హం.

# తగ్గిపోయిన ఐటీసీ లాభం




డైవర్సిఫైడ్ దిగ్గజం ఐటీసీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2024-25) మూడో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. అక్టోబర్-డిసెంబర్(క్యూ3)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 7 శాతం క్షీణించి రూ. 5,103 కోట్లకు పరిమితమైంది. గతేడాది(2023-24) ఇదే కాలంలో కేవలం రూ. 5,407 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం 8 శాతంపైగా బలపడి రూ. 20,946 కోట్లను తాకింది.గత క్యూ3లో రూ. 19,309 కోట్ల టర్నోవర్ అందుకుంది. అయితే మొత్తం వ్యయాలు సైతం 12 శాతం పెరిగి రూ. 14,414 కోట్లకు చేరాయి. కాగా.. రెడీ టు కుక్ ఫుడ్స్ విభాగంలోని ప్రసూమాలో 100 శాతం వాటా కొనుగోలు చేయనున్నట్లు ఐటీసీ పేర్కొంది. ఇందుకు తప్పనిసరి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు తెలియజేసింది. తొలుత 62.5 శాతం వాటాకుగాను రూ. 187 కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు వెల్లడించింది.తదుపరి మూడేళ్లలో దశలవారీగా మిగిలిన 37.5 శాతం వాటాను సొంతం చేసుకోనున్నట్లు వివరించింది. తొలుత ప్రసూమా మాతృ సంస్థ యాంపిల్ ఫుడ్స్ నుంచి 43.8 శాతం వాటాకు రూ. 131 కోట్లు వెచ్చించనుంది. ఈ బాటలో మరో రూ. 56 కోట్లతో వాటాను 62.5 శాతానికి పెంచుకోనున్నట్లు తెలియజేసింది. ఫలితాల నేపథ్యంలో ఐటీసీ షేరు బీఎస్ఈలో 1.5 శాతం క్షీణించి రూ. 441 వద్ద ముగిసింది.

# అరబిందో ఫార్మా లాభం రూ. 846 కోట్లు




ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో ఔషధ రంగ దిగ్గజం అరబిందో ఫార్మా నికర లాభం రూ. 846 కోట్లుగా నమోదైంది. గత క్యూ3లో ఇది రూ. 940కోట్లు. మరోవైపు తాజాగా ఆదాయం రూ. 7,352 కోట్ల నుంచి రూ. 7,979 కోట్లకు చేరింది. త్రైమాసికాలవారీగా చూస్తే అత్యధిక ఆదాయాన్ని నమోదు చేసినట్లు కంపెనీ ఎండీ కె. నిత్యానంద రెడ్డి తెలిపారు.కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టడం ఇందుకు దోహదపడినట్లు ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తయారీ సామర్థ్యాలను మరింతగా మెరుగుపర్చుకోనున్నామని, స్పెషాలిటీ.. ఇంజెక్టబుల్స్ వ్యాపారాన్ని విస్తరించనున్నామని నిత్యానంద రెడ్డి వివరించారు. దీనితో లాభదాయకత చెప్పుకోతగ్గ స్థాయిలో మెరుగుపడుతుందని చెప్పారు.సమీక్షాకాలంలో అమెరికా ఫార్ములేషన్ విభాగం సుమారు రెండు శాతం క్షీణించి రూ. 3,671 కోట్లుగా, యూరప్ ఫార్ములేషన్స్ 23 శాతం పెరిగి ఆదాయం రూ. 2,121 కోట్లుగా, గ్రోత్ మార్కెట్స్ విభాగం 39 శాతం వృద్ధితో రూ. 873 కోట్లుగా నమోదైంది. పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలపై కంపెనీ రూ. 450 కోట్లు వెచ్చించింది. బీఎస్ఈలో కంపెనీ షేరు స్వల్పంగా క్షీణించి రూ. 1,184.50 వద్ద క్లోజయ్యింది.

# ఘనంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



తెలంగాణ బ్యూరో : యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి మరియు బీబీనగర్ మండల్ అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా బీబీనగర్ యూత్ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి ఉన్నత శిఖరాలకి ఎదగాలని ఆయు ఆరోగ్యాలతో దేవుని ఆశీషులు ఉండాలని మహదేవపూర్ వేణుగోపాల స్వామి ఆలయం ప్రత్యేక పూజలు నిర్వయించి మరియు పండ్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, రాష్ట్ర నాయకులు గోలి పింగళ్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ ,పట్టణ అధ్యక్షులు పెంటయ్య గౌడ్,కాసుల అంజనేలు గౌడ్,మన్నె బాలరాజ్, గుడి చైర్మన్ శివ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సోమ శివ,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అరిగె శ్రీధర్, నాయకులు ఉప్పలంచి శ్రీకాంత్,వర్మ,సాయినాథ్, విజయ్ గౌడ్,అఫ్రోజ్, నవీన్, మధు యాదవ్, తదితరు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# వి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు




అనకాపల్లి, : అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం అప్పలరాజుపురం లలితాదేవి వృద్ధాశ్రమంలో వి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు వికలాంగులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. దొండా నరేష్ టిడిపి టౌన్ అధ్యక్షులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొని ఉదయం టిఫిన్ మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రూరల్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆడారి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ ఏవి శ్రీకాంత్, జిల్లా సెక్రెటరీ ఈదరాడ ఈశ్వరరావు, వి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వడ్డీ సత్యారావు ల ఆధ్వర్యంలో 50 మంది వృద్ధులకు వికలాంగులకు వైద్య పరీక్షలు చేసి తగిన మందులు ఉచితంగా అందజేశారు. అనకాపల్లి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు హౌసింగ్ బోర్డు చైర్మన్ అయినటువంటి బత్తుల తాతయ్య బాబు కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పుట్టినరోజులు ఎన్నో




జరుపుకొని ఆయురారోగ్యాలు మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. ఆ దేవుని కృప ఉండాలని కోరుకుంటూ జిల్లా అధ్యక్షులు ఆడారి శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు ఏవి శ్రీకాంత్ ప్రధాన కార్యదర్శి ఈదరాడ ఈశ్వరరావు వి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ వడ్డీ సత్యారావు ఆశ్రమల సభ్యులందరూ అభినందించారు.

# ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థిని గెలిపించండి

## ఎన్నికల ప్రచారంలో అనకాపల్లి నాయకులు



అనకాపల్లి : ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలనే ప్రచారం లో భాగంగా రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు కార్యాలయంలో పాలకొల్లు నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర కూటమి పార్టీ నాయకులతో కలిసి పాలకొల్లు టౌన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. దీనిలో భాగంగా క్లస్టర్లు, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ ఇంచార్జ్ లు, మండల పార్టీ నాయకులు కూటమి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ఓటర్స్ దగ్గరకి నేరుగా వెళ్లి వివరించాలని సురేంద్ర తెలియజేస్తూ పాలకొల్లు పట్టణం లో ఓటర్స్ ని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు మందాడ అవినాష్, బీసీ సెల్ నాయకులు కడలి గోపి,31వ వార్డు ఇంచార్జ్ దనాని సూర్య ప్రకాష్,జనసేన నాయకులు శిడగం సూరి, తుల రామలింగేశ్వరరావు, టీడీపీ 26వ వార్డు కార్యదర్శి బుద్ధరాజు గోపాల కృష్ణ రాజు, వార్డు ప్రెసిడెంట్ కావురు ముత్యాల రాజు,కశింకోట మండలం టీడీపీ అధికార ప్రతినిధి/గంటా యువసేన కన్వీనర్ జెర్రిపోతుల నూకునాయుడు, అనకాపల్లి మండలం తెలుగు యువత అధ్యక్షులు మరపురెడ్డి సత్యనారాయణ,కోలుకూరి శ్రీనివాస్, దొరబాబు, బీరా కిరణ్, మళ్ల సాంబమూర్తి కొల్లు ఉదయ్ పవన్ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# దేశ రాజకీయాలపై వెంకయ్య నాయుడు ది చెరగని ముద్ర

## రాష్ట్ర మంత్రి - కొండపల్లి శ్రీనివాస్



విజయనగరం/ : గజపతినగరం మాజీ ఉపరాష్ట్రపతి, మాజీ కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎం .వెంకయ్య నాయుడు గురించి ఎంత చెప్పినా తక్కువేనని రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ , సర్ఫ్ ,ఎన్నారై వ్యవహారాల శాఖ మాత్యులు కొండపల్లి శ్రీనివాస్ అన్నారు . శనివారం కొత్తవలస మండలం మంగళ పాలెం గ్రామంలో గల గురుదత్త చారిటబుల్ ఆసుపత్రి ప్రారంభానికి విచ్చేసిన ఎం.వెంకయ్యనాయుడుతో మంత్రి శ్రీనివాస్ కొంతసేపు ముచ్చటించారు ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ రాజకీయాలపై చెరగని ముద్ర వేసిన మహోన్నత వ్యక్తి వెంకయ్య నాయుడు అని , అదేవిధంగా సమాజ సేవ పై వారికి ఉన్న అంకితభావం గురించి ఎంత చెప్పినా తక్కువేనని మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ,గంట్యాడ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ ఏ సి పి మహేష్ గౌడ్ జన్మదిన వేడుకలు



తెలంగాణ బ్యూరో : కుషాయిగూడ ఏసిపి మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ కుషాయిగూడ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు . కుషాయిగూడ ఏసిపి కార్యాలయంలో మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ జర్నలిస్ట్ లు వేణు గోపాల్ గౌడ్, అమరేందర్ గౌడ్, సందీప్, సుందర్, కార్తీక్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్రారంభమైన.. బాబా ఖాదర్ షా వలీ 66వ ఉరుసు మహోత్సవం..

విజయనగరం,: ఫిబ్రవరి 8: సూఫీ అధ్యాత్మిక చక్రవర్తి, హజరత్ సయ్యద్ షహిన్ షా బాబా ఖాదర్ వలీ (ర.అ.) వారి 66వ సూఫీ సుగంధ సుమహోత్సవాలు శనివారం బాబామెట్ట దర్గా, దర్బార్ షరీఫ్ లో ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు శనివారం ఉదయం 6 గంటలకు పవిత్ర ఖురాన్ షరీఫ్ పఠనంతో ఉరుస్ మహోత్సవాలు మొదలయ్యాయి. అనంతరం ఖాదర్ బాబా దర్బార్ నుంచి ఆయన ప్రియ శిష్యులు హజరత్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదర్ బాబా వారి సూఫీ ఆధ్యాత్మిక వారసులు చీమలపాడు దర్గా పీఠాధిపతి మొహమ్మద్ ఖ్వాజా మోహియునుద్దీన్ షా తాజ్ ఖాదరి, విజయనగరం సూఫీ దర్గా, దర్బార్ షరీఫ్ ముతవల్లి డా. మొహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ నేత్రుత్వంలో అశేష బాబా భక్తులు, ప్రేమికులతో కలిసి ఫకీర్ మేళా, డప్పు వాయిద్యాలతో మెట్టపై ఉన్న ఖాదర్ బాబా దర్గాకు ఊరేగింపుగా వెళ్లి బాబా దివ్య సమాధికి సుగంధ పరిమళ ద్రవ్యాలను, పూలు, గజమాలలుతో చాదర్ సమర్పణ గావించారు. విశ్వ శాంతి కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేసి దర్గా సన్నిధిలో జెండా స్థాపన చేసి ఉరుసు మహోత్సవాలను ప్రార్ధనలతో ఘనంగా ప్రారంభించారు. అనంతరం భారీగా తరలి వచ్చిన భక్తుల కోసం దర్బార్ లో ఏర్పాటు చేసిన బారీ లంగర్ ఖానాలో దివ్య అన్న సమారాధనను ఖ్వాజా బాబా ప్రారంభించి అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా సూఫీ పీఠాధిపతి సజ్జాద నషీన్ ముహమ్మద్ ఖాజా మోహియుద్దీన్ షా ఖాదరి



భక్తులనుద్దేశించి మాట్లాడుతూ ఉరుసులో ప్రధాన ఘట్టం ఆదివారం జరుగుతుందని తెలిపారు. ఖాదర్ షా వారు జీవించి ఉన్న కాలంలో చిత్రీకరించిన ఆయన చిత్ర పటాన్ని చాదర్, పూలు, సుగంధ ద్రవ్యాలతో ఒక ప్రత్యేక వాహనంపై ఉంచి నషాన్, చాదర్, సందల్ షరీఫ్ లతో, ఫకీర్ మేళా ఖవ్వాలీలతో దర్బార్ షరీఫ్ నుంచి నగర పుర వీధుల్లో భారీ ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం అశేష భక్తుల కోసం భారీ లంగర్ ఖానాలో దివ్య అన్న సమారాధన అర్ధ రాత్రి వరకు నిర్విరామంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. సోమవారం చాదర్ సమర్పణ, దస్తార్ బందీ, భక్తులకు తబరుక్ ప్రసాదాల పంపిణీ, సలామ్ ఖుల్ షరీఫ్ కార్యక్రమాలతో ఉరుసు ఉత్సవాలు ముగుస్తాయని ఖాజా బాబు తెలిపారు.

### ఖాదర్ బాబా ఆధ్యాత్మిక విప్లవ కారుడు : సజ్జదా నషీన్ ఖ్వాజా మోహియునుద్దీన్

భారత్ దేశంలో 850 ఏళ్ళ క్రితం హజరత్ బాబా ఖ్వాజా మోహియునుద్దీన్ ద్వారా సూఫీ సంప్రదాయమనే ఆధ్యాత్మిక విప్లవం వచ్చిందని ఆ మార్గంలో ఉద్భవించిన అధ్యాత్మిక విప్లవకారుడు హజరత్ బాబా ఖాదర్ వలి అని కీర్తించారు. ఆయన ద్వారా 1900



నుంచి 1961 వరకు విజయనగరంలో అధ్యాత్మిక విప్లవం పురుడుపోసుకుందన్నారు. ఈ ఆధ్యాత్మిక విప్లవం ద్వారా ఖాదర్ బాబా అనేక మంది ముస్లిం, ముస్లిమేతరులను సూఫీ పరంపర వారసులుగా తీర్చిదిద్దారని అన్నారు. అప్పలస్వామి నాయుడు అనే వ్యక్తిని ఫరీద్ మస్తాన్ అవులియాగాను , ఖమ్మంలో బెల్లంకొండ లక్ష్మి నారాయణను బాబా అజీమ్ ఖాన్ గా, మారుమూల కృష్ణా జిల్లా చీమలపాడులో ఒక బాలుడిపై తన కృపా కటాక్షాల నుంచి అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబాగాను తయారు చేసారని అన్నారు. విజయనగరం ఖాదర్ బాబా దర్గా విశ్వ శాంతికి నిలయమని, జాతీయ సమైక్యతకు చిరునామా అని, ప్రేమ, సత్యం, దయ అనే అధ్యాత్మిక పునాదు రాళ్లతో ఈ పుణ్య క్షేత్రం నిర్మితమైందని అన్నారు.

# సేవ కూడా జీవితంలో ఒక భాగం కావాలి

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు







కొత్తవలస (విజయనగరం), : ప్రతీఒక్కరూ సేవా దృక్పధాన్ని అలవర్చుకోవాలని, సేవ కూడా జీవితంలో ఒక భాగం కావాలని గౌరవ మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. కొత్తవలస మండలం మంగళపాలెంలో శనివారం జరిగిన శ్రీగురుదేవ ఛారిటబుల్ ట్రస్టు 27 వ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, గురుదేవా చారిటబుల్ ట్రస్టు సేవలను ప్రశంసించారు. ఒక మారుమూల ప్రాంతంలో పల్లె ప్రజలకు ఇటువంటి సేవాకార్యక్రమాలను అందిస్తున్న జగదీష్‌బాబును అభినందించారు. ఇతరులకు సేవ చేయడం, కష్టసుఖాలను తోటివారితో పంచుకోవడం మన భారతీయ హైందవ సంస్కృతిలోనే ఉందని అన్నారు. సర్వేజనా సుఖినోభవంతు అన్నది మన మౌలిక సూత్రమని పేర్కొన్నారు. కష్టపోయిన, నష్టపోయిన వారిని, సమాజంలో అట్టడుగున దయనీయ పరిస్థితుల్లో ఉన్నవారిని, ఆపదో ఉన్నవారిని, అన్యాయానికి గురైన వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపైనా ఉందని చెప్పారు. జన్మనిచ్చిన తల్లితండ్రులకు, విద్యనేర్పిన గురువులకు, సమాజానికి ఎల్లప్పుడూ కృతజ్ఞులై ఉండి సేవ చేయాలని సూచించారు. ఇతరులకు సేవ చేయడం కూడా మన జీవితంలో ఒక భాగం




చేసుకోవాలని కోరారు. అప్పుడే జీవితానికి సంపూర్ణత్వం సిద్ధిస్తుందని చెప్పారు. ప్రకృతికి దగ్గరగా ఉండి జీవనాన్ని కొనసాగించాలని, జీవనశైలిని మార్చుకొని ఆరోగ్యంగా ఉండాలని, చదువుతోపాటు సంస్కారాన్ని అలవర్చుకోవాలని, కుటుంబ వ్యవస్థ బలపడాలని, సామాజిక చింతన పెరగాలని, సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలని ఆయన ఆకాంక్షించారు. ఎస్.కోట ఎంఎల్ఏ కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ, ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో ఆరోగ్యమే మహాభాగ్యమని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఇటీవల కాలంలో కేన్సర్ వ్యాధి పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలు తమ అనారోగ్యాన్ని ఎవరికీ చెప్పుకోలేక ఇబ్బంది పడుతున్నారని, కేన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం వల్ల వ్యాధిగ్రస్తులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.వెంకయ్య నాయుడు ముందుగా ట్రస్టు ఆధ్వర్యంలో నిర్మించిన కేన్సర్ ఆసుపత్రిని, కృత్రిమ అవయవాల తయారీ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం జరిగిన సభలో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను, చేతికర్రలను, మోటరైజ్డ్ ట్రైసైకిళ్లను, వినికిడి యంత్రాలను, వీల్ ఛైర్లను పంపిణీ చేశారు. ట్రస్టు వ్యవస్థాపకులు జగదీష్‌బాబు ముందుగా మాట్లాడుతూ, ట్రస్టు కార్యకలాపాలను, స్థాపనకు దారితీసిన పరిస్థితులను వివరించారు. ఇప్పటివరకు సుమారు 2లక్షలా, 40 వేలమందికి కృత్రిమ కాళ్లు, చేతులను అందజేయడం జరిగిందని చెప్పారు. ప్రముఖ క్రికెటర్ యువరాజ్‌సింగ్ ఫౌండేషన్‌తో ఎంఓయు చేసుకుంటున్నామని, తద్వారా కేన్సర్ రోగులకు సేవలను, స్క్రీనింగ్ పరీక్షలను మరింత విస్తృతం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అతిధులను మాజీ ఉపరాష్ట్రపతి చేతులమీదుగా సత్కరించారు. కార్యక్రమంలో పలువురు ట్రస్టు ప్రతినిధులు, దాతలు, వైద్యులు, యువరాజ్‌సింగ్ ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# నాడు ఏపీ, నేడు ఢిల్లీ ఫలితాలే నిదర్శనం

## ప్యాలెస్‌లు కట్టుకుని.. ఓడిపోయారు..

## మద్యంలో అవినీతికి పాల్పడితే బాగుపడరు

## ఢిల్లీ, పంజాబ్‌లలోనూ విధ్వంసమే

## ఏపీలో ఐదేళ్లలోనే అదే స్థాయి వైపరీత్యం




ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదాను నేనెలా ఇస్తాను?:చంద్రబాబు

అమరావతి, : అవినీతిపరులైన నాయకులు ఎల్లకాలం ప్రజలను మభ్యపెట్టలేరని... మొన్న ఏపీ, నేడు ఢిల్లీ ఓటర్లు ఈ విషయాన్ని రుజువు చేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఏపీ, ఢిల్లీ మధ్య చాలా సారూప్యతలు ఉన్నాయన్నారు. శనివారం ఉండవల్లిలోని తన నివాసంలో ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై ఆయన మాట్లాడారు. 'సంక్షేమం పేరిట బటన్ నొక్కి ప్రజలను మోసం చేశారు. దీనిపై ప్రశ్నిస్తే సామాజిక మాధ్యమాల ద్వారా దుమ్మెత్తి పోయడం, వ్యక్తిగత దూషణలు చేయడం, అరెస్టులు చేయడం, గర్వంతో నోటికొచ్చినట్లు మాట్లాడటం చేశారు. ఇలాంటి రాజకీయ కాలుష్యాన్ని ప్రజలు ఎక్కువ కాలం భరించలేక ఓటుతో బుద్ధి చెప్పారు. ఢిల్లీలోనూ అద్భుతమైన విద్యా వ్యవస్థను తీసుకొచ్చామని చెబుతూ ఉన్నత విద్యను నాశనం చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఊసే మరిచిపోయారు. ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించలేకపోయారు. ఢిల్లీని చెత్త నగరంగా మార్చేశారు. వాయు కాలుష్యానికి చిరునామాగా చేశారు. అందుకే ఢిల్లీ మోడల్ పూర్తిగా విఫల నమూనా అని చెబుతా. పంజాబ్‌లోనూ ఢిల్లీలాంటి పరిస్థితే ఏర్పడింది. ఒకప్పుడు దేశానికి కావాల్సిన సైన్యాన్ని, ఆహారాన్ని సమకూర్చే పంజాబ్ ఇప్పుడు డ్రగ్స్ కేంద్రంగా మారిపోయింది. పంజాబ్ నుంచి రోజూ ఓ రైలు నిండా ప్రజలు క్యాన్సర్ ట్రీట్‌మెంట్ కోసం ఢిల్లీకి వచ్చే పరిస్థితిని అక్కడి పాలకులు తీసుకొచ్చారు. ఢిల్లీ, పంజాబ్‌ల్లో విధ్వంసానికి సమయం పడితే, ఏపీలో ఐదేళ్లలోనే విధ్వంసాన్ని సృష్టించారు. ఏపీలో నాయకులు గర్వంతో నోటికి వచ్చింది మాట్లాడేవారు. అలాంటి వారి పరిస్థితి ఇప్పుడు ఏమైందో చూస్తున్నాం' అని పేర్కొన్నారు.

### ప్యాలెస్‌ల్లోకి వెళ్లకుండానే...

'మద్యం ద్వారా అవినీతి చేసి ఆదాయాన్ని సమకూర్చుకోవాలని చూసిన కుటుంబాలేవీ బాగుపడిన దాఖలాల్లేవు. అది పాపిష్టి సొమ్ము. టీడీపీ హయాంలో ప్రజల ఆరోగ్యం దెబ్బతినకూడదని ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కాహాల్ ఇచ్చే వాళ్లం. కానీ వైసీపీ హయాంలో డబ్బుల కోసం రా లిక్కర్ అమ్మి ప్రజల ప్రాణాలతో ఆడుకున్నారు. ఢిల్లీలోనూ లిక్కర్ స్కాం చేసిన వాళ్లు ఓటమి పాలయ్యారు. విశాఖ రుషికొండను పవిత్ర ప్రదేశంగా చూస్తారు. దేవతలు ధ్యానం చేసిన అలాంటి ప్రదేశంలో ప్యాలెస్ కట్టుకోవాలన్న ఆలోచన చేసిన నాయకులు, ఢిల్లీలో శీష్‌మహల్ అనే విలాసవంతమైన ప్యాలెస్ కట్టిన నాయకులు ఇప్పుడు ఓటమి పాలయ్యారు. రెండుచోట్లా ఇద్దరు నాయకులు ప్యాలెసల్లోకి పోకుండానే అధికారాన్ని కోల్పోయారు. రూ.10 లక్షల కోట్లు అప్పు చేసి.. మేం సంక్షేమం ఇచ్చాం, మీరు ఇవ్వలేదని అంటున్నారు. ఓటేసిన పాపానికి కాటేసినవారు, ఇప్పుడు సంక్షేమం పేరుతో గగ్గోలు పెట్టడం దారుణం. అసమర్థులకు ఓటేస్తే విలువైన కాలాన్ని పోగొట్టుకోవడం తప్ప సాధించేది ఏమీ ఉండదు. సంపద సృష్టించలేని వారు, ఆదాయం పెంచలేని వ్యక్తులు బటన్ నొక్కుడు పేరుతో డబ్బులు పంచడానికి అనర్హులు. ఆదాయం పెంచాలి. ప్రజల జీవన ప్రమాణాలను, తలసరి ఆదాయాన్ని పెంచాలి. అప్పుడు సంక్షేమం ఇవ్వాలి' అని చంద్రబాబు పేర్కొన్నారు.

### డబుల్ ఇంజిన్ సర్కారుతో అభివృద్ధి

'చరిత్రలో ఒకప్పుడు తీసుకున్న నిర్ణయాల ప్రభావంతో ఇప్పుడు ఎలాంటి ఫలితాలు వచ్చాయి, ఈ రోజు తీసుకున్న నిర్ణయాల ప్రభావం భవిష్యత్తు ఎలా ఉంటుంది అన్న ఆలోచన చేసినవాడే సరైన నాయకుడు. ఏపీలో 2047కి 42వేల డాలర్ల తలసరి ఆదాయం తీసుకురావాలన్నది లక్ష్యం. ఇది సాకారం కావాలంటే 15% వృద్ధి రేటు ఉండాలి. 2014-19లో వృద్ధి రేటు 13.5% ఉండేది. వైసీపీ హయాంలో 10 శాతానికి పడిపోయింది. దీనివల్ల రాష్ట్రం వెనుకబడిపోయింది. మోదీ నాయకత్వంలో 2047 నాటికి దేశం నంబర్ వన్‌గా నిలుస్తుంది. అప్పటికి ఏపీని నం.1 చేయాలన్నది నా ఆలోచన. రాష్ట్రంలో, దేశంలో ఒకే ప్రభుత్వం ఉంటే డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి వేగవంతంగా ఉంటుంది' అని చంద్రబాబు స్పష్టం చేశారు.

### జగన్ వ్యాఖ్యలకు కౌంటర్

జగన్ 2.0తో వస్తానన్న వ్యాఖ్యలపై విలేకరుల ప్రశ్నకు చంద్రబాబు స్పందిస్తూ.. గర్వంతో మాట్లాడే వ్యక్తులతో రాజకీయాలు చేయాలంటే బాధవేస్తుందన్నారు. సభలో సీఎంకు ఇచ్చే సమయం తనకు ఇస్తే అసెంబ్లీకి వస్తానన్న జగన్ వ్యాఖ్యలపై విలేకరుల ప్రశ్నకు స్పందించారు. 'ప్రజలు ఆయనకు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. నేనెలా ఇస్తాను? అలాంటి వితండ వాదనకు ఎవరూ సమాధానం చెప్పలేరు. మనం విలువలు పాటించకుండా విలువల గురించి చెప్పడం హాస్యాస్పదం' అని అన్నారు.

### సుస్థిర ప్రభుత్వాలతో స్థిరమైన వృద్ధి గుజరాత్ దీనికి స్పష్టమైన ఉదాహరణ: చంద్రబాబు

ఒకే పార్టీ, ఒకే నేత ఎక్కువ కాలం అధికారంలో ఉన్న రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయని చంద్రబాబు అన్నారు. గుజరాత్‌లో ఐదుసార్లు బీజేపీ గెలిచిందని, స్థిరమైన పాలన వల్ల అక్కడ 15రెట్లు జీఎస్‌డీపీ పెరిగిందని, ప్రస్తుత తలసరి ఆదాయం 4,500 డాలర్లని వివరించారు. ఏపీలో 2019లో తాను గెలిచి ఉంటే గుజరాత్‌తో సమానంగా రాష్ట్ర జీఎస్‌డీపీ ఉండేదన్నారు. దేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు మోదీ అని, కొంతమందికి ఇష్టమున్నా లేకున్నా వాస్తవం ఇదేనన్నారు. స్థిరమైన ప్రభుత్వం ఉంటే అభివృద్ధి బాగుంటుందనే మోడల్‌ను మోదీ తయారు చేశారని, దాన్ని ఢిల్లీ ప్రజలు నమ్మి ఓటేశారన్నారు. దేశంలో గడిచిన 35ఏళ్ల పాటు జరిగిన అభివృద్ధిపై చర్చ జరగాలన్నారు. 'ఏ రాష్ట్రం.. ఏ సమయంలో, ఎవరి పాలనలో ఉంది. అప్పుడు జరిగిన అభివృద్ధిపై చర్చ జరగాలి. నీతి ఆయోగ్ ఈ బాధ్యతను తీసుకోవాలి' అని కోరారు. 'దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభించి 34ఏళ్లు అయింది. మన తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలతో అభివృద్ధి కొత్త పుంతలు తొక్కింది. వాటిని అందిపుచ్చుకుని మంచి పాలసీలు అమలు చేసిన రాష్ట్రాలు అభివృద్ధి బాట పట్టాయి. సుస్థిరమైన ప్రభుత్వాలు ఉన్నచోట మరింత అభివృద్ధి జరిగింది' అని తెలిపారు. 1995 నుంచి 2024 వరకు ఏ రాష్ట్రంలో జీఎస్‌డీపీ ఎన్ని రెట్లు పెరిగిందో ఆయన వివరించారు.

## గుండె నొప్పికి ఉచితంగా ఇంజక్షన్.. ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి.



ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నేటి సమాజంలో గుండె నొప్పితో బాధపడుతూ, గుండెపోటుతో చాలామంది మృతి చెందుతున్నారు. ఇటువంటి సమయంలో నేటి ప్రభుత్వం పేదల గుండెకు భరోసాగా, 45 వేల రూపాయలు విలువ చేసే ఇంజక్షన్ వేయించి, ప్రాణాల నుండి కాపాడటం జరుగుతోందని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ మాధవి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ గుండెపోటు అనేది అధికంగా బీపీ, షుగర్ ఉన్నవారికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. చాతి నొప్పి, ఎడమ భుజం లాగడం, ఆకస్మికంగా ఆయాసం రావడం, గుండె దడ రావడం, స్పృహ కోల్పోవడం లాంటివి గుండెపోటు లక్షణాలు అని తెలిపారు. ఇటువంటి లక్షణాలు ఉన్నప్పుడు వెనువెంటనే మొదటి గంటలోపు తాము ఇచ్చే వైద్య చికిత్సలతో పాటు ఇంజక్షన్ వేయించుకున్నప్పుడు పూర్తి దశలో ప్రాణము నుండి కాపాడగలమని వారు తెలిపారు. ప్రభుత్వమే 45 వేల రూపాయలు విలువచేసే ఇంజక్షన్ పేద ప్రజలకు ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. స్టెమి గుండెకు భరోసాగా ఉంటుందని తెలిపారు. ఈ లక్షణాలు ఉన్నవారు మొదటి గంటలోనే అత్యంత కీలకంగా భావించి వెంటనే ప్రాణాలను కాపాడుకోవడానికి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య చికిత్సలు అందించుకోవాలని తెలిపారు. గుండెపోటు వచ్చిన గంటలోపే టెనెట్ ప్లేస్ అనే ఇంజక్షన్ తో ప్రాణాలను రక్షించే అవకాశం ఉందని తెలిపారు. పేదల కోసమే ప్రభుత్వం ఇటువంటి సేవలను నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ఇప్పటివరకు మా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక పరీక్షలను నిర్వహించి మొదటి గంటలోనే టెనెట్ ప్లేస్ అనే ఇంజక్షన్ ను 24 మంది రోగులకు ఇచ్చి ప్రాణాలను కాపాడడం జరిగిందని తెలిపారు. వీటిపై ఆసుపత్రికి వచ్చే రోగులకు కూడా ప్రతిరోజు అవగాహన చేయడం జరుగుతోందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సేవలు పూర్తిగా ఉచితమని తెలిపారు. గుండెకు సంబంధించిన ఎటువంటి ఇబ్బందులు కలిగిన ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స తో పాటు గుండెపోటు భవిష్యత్తులో రాకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గౌరవ నల్సా పథకములపై న్యాయ సేవల సభ్యులకు సెన్సిటైజేషన్ కార్యక్రమం:

శ్రీకాకుళం : గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ జునైద్ అహ్మద్ మౌలానా, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, వారి సూచనల మేరకు గౌరవ ఆర్ సన్యాసినాయుడు, కార్యదర్శి -కం- సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు గౌరవ నల్సా పథకములు అయిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024, జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (నల్సా) వారి మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు మరియు మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024 ల పై న్యాయ సేవల సభ్యులకు సెన్సిటైజేషన్ ప్రోగ్రామ్ ను నిర్వహించడం జరిగినది.

### ఈ సందర్భంగా మాట్లాడుతూ



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (నల్సా) వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2024: లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987, స్పెషల్ జోనల్ పోలీస్ యూనిట్, సపోర్ట్ పర్సన్స్ గార్డియన్ మరియు వార్డ్ యాక్ట్, బాలల మరియు కౌమార లేబర్ చట్టం 1986, బాలల హక్కుల పరిరక్షణ చట్టం 2005, పిల్లల

# న్యాయ విభాగము:





నిషేధ వివాహ చట్టం 2006 బాల్య న్యాయ చట్టం 2015 ఉచిత మరియు నిర్బంధ విద్య కోసం పిల్లల హక్కు చట్టం 2009 లైంగిక నేరాల నుంచి పిల్లల సంరక్షణ చట్టం 2012 పిల్లల కోసం జాతీయ విధానం 2013 మిషన్ వాత్సల్య పథకం 2022 మోడల్ పోస్టర్ కేర్ మార్గదర్శకాలు 2024 పథకం కింద చర్యలు, సంరక్షణ మరియు రక్షణ అవసరమైన పిల్లలకు న్యాయ సేవలు న్యాయ సేవలు ప్రదాతలు మరియు సంస్థల బాధ్యతలు మొదలుకు వాటిని వివరించారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (నల్సా) వారి మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు మరియు మేధో వైకల్యాలున్న వ్యక్తులకు చట్టపరమైన సేవలు పథకం 2024.. వికలాంగుల హక్కుల చట్టం 2016, మానసిక ఆరోగ్యం సంరక్షణ చట్టం 2017, జాతీయ మానసిక ఆరోగ్య విధానం 2014, జాతీయ ఆత్మహత్య నివారణ వ్యూహం 2022, జాతీయ టెలిమెంటల్ హెల్త్ ప్రోగ్రాం పథకం కింద చర్యలు మరియు జోక్యాలు మానసిక ఆరోగ్యం సంరక్షణ పొందే హక్కులు హక్కు వ్యక్తిగత పరిచయాలు మరియు కమ్యూనికేషన్, ముందస్తు మరియు భద్రత హక్కు, ఇంట్లో మరియు కుటుంబంతో నివసించే హక్కు, న్యాయం పొందే హక్కు, మానసిక ఆరోగ్యం వద్ద న్యాయ సేవలు స్థాపనలు మనోన్యాయ క్లినిక్ లను చట్టపరమైన సేవల ప్రదాతలు మరియు సంస్థ యొక్క బాధ్యతలు, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, చైల్డ్ లైన్ హెల్ప్లైన్ నెంబర్ 1098, దివ్యాంగజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14456, ఉచిత న్యాయ సహాయము మొదలగు అంశాలను వివరించారు. స్థానిక జిల్లా కోర్టు భవనం నందు న్యాయ విజ్ఞాన సదనంలో పారా లీగల్ వాలంటీర్స్, పానెల్ లాయర్స్ తో మీటింగ్ ఏర్పాటు చేసి వీటి గురించి చర్చించారు.

## రిజర్వేషన్ పరిరక్షణ సమితి సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ జర్నలిస్టు యాగంటి




నంద్యాల జిల్లా డోన్ : రిజర్వేషన్ పరిరక్షణ సమితి సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ గా జర్నలిస్టు యాగంటిని, ఆర్ పి ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్ పోతుల నాగరాజు ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు నియమిత పత్రాన్ని జర్నలిస్టు యాగంటికి అందజేయడం జరిగింది..అనంతరం డాక్టర్ పోతుల నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుత సోషల్ మీడియా రాజకీయాలలో కీలకపాత్ర పోషిస్తోందన్నారు.అయితే ఆయా పార్టీలకు చెందిన కొంతమంది రాజకీయ నాయకులు తప్పుడు ప్రచారాలకు సోషల్ మీడియాను వేదికగా వాడుకుంటున్నారన్నారు.అయితే రాజకీయ నాయకులు ఒకరినొకరు దూషించుకోవడమే తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడం లేదన్నారు.. ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేస్తున్న ప్రభుత్వాలకు, రాజకీయ నాయకులకు వ్యతిరేకంగా ఆర్ పి ఎస్ బుద్ధి చెప్పే విధంగా పోరాటం చేస్తుందని, రాజ్యాంగ సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని వారు తెలిపారు. ఆర్ పి ఎస్ సోషల్ మీడియా బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు..

## ప్రారంభమైన ఏడవ స్టేట్ లెవెల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ పోటీలు.. యువర్స్ ఫౌండేషన్.




ధర్మవరం : శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణములోని కొత్తపేట, రామ్ నగర్ లో గల శ్రీ ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏడవ స్టేట్ లెవెల్ ఓపెన్ చెస్ టోర్నమెంటులు ప్రారంభం కావడం జరిగిందని యువర్స్ అధ్యక్షులు షీలా నాగేంద్ర కార్యదర్శి జయరాం కోశాధికారి వెంకటాద్రి మోహన్, పీఆర్వో రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చెస్ పోటీలు రెండు రోజులు పాటు (ఈనెల 7 అండ్ 8 వ తేదీలు) నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వివిధ జిల్లాల నుండి ఈ పోటీలకు రావడం జరిగిందని మొత్తం 250 మంది చెస్ క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. మొత్తం 60 వేల రూపాయల ప్రైజ్ నగదు బహుమతులు ఉంటాయని తెలిపారు. రెండవ రోజున విజేతలకు నగదు బహుమతులతో పాటు ట్రోపులు, మెడల్స్, షీల్డ్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వచ్చిన క్రీడాకారులందరికి కూడా రెండు రోజులపాటు వసతి, భోజనం కూడా కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ స్టేట్ చెస్ అసోసియేషన్ కార్యదర్శి సుమన్, ఏపీ స్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ, టోర్నమెంట్ హానేబుల్ ప్రెసిడెంట్ డాక్టర్ బి వి సుబ్బారావు పాల్గొనడం జరిగిందని తెలిపారు. వీరి ఇరువురి ద్వారా చెస్ పోటీలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అనంతరం చెస్ పోటీల వల్ల కలుగు ఉపయోగాలను కూడా క్రీడాకారులకు వివరించడం జరిగిందని వారు తెలిపారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు, హైయ్ బ్రో చెస్ అకాడమీ అనంతపురం ఆర్గనైజింగ్ కార్యదర్శి జాకీర్ హుస్సేన్ నేతృత్వంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. చెస్ పోటీలు ఆడటంలో క్రీడాకారులు హోరాహోరీగా తమ సత్తాను చాటారని తెలిపారు. మొదటిరోజు ఏడు రౌండ్లు, రెండవ రోజు రెండు రౌండ్లతో ఈ చెస్ పోటీలు ముగుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గర్రె రమేష్ బాబు, వై కే. శ్రీనివాసులు, పోలా ప్రభాకర్, కోటేశ్వరరావు, సుంకు సుకుమార్, బండ్లపల్లి రంగనాథ్, చాంద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రైతు రుణ ఘోష..!

### ఎక్కడా రూపాయి అప్పు పుట్టని పరిస్థితి
### గత ప్రభుత్వ వైఖరితో అప్పుల ఊబిలోకి
### ప్రభుత్వం మారినా దక్కని రుణ పరపతి
### ససేమిరా అంటున్న బ్యాంకులు, సొసైటీలు
### ప్రైవేటు ఫైనాన్షియర్ల చేతికి చిక్కి విలవిల
### సేల్‌డీడ్ల రూపంలో ప్లాట్లు కోల్పోతున్న దైన్యం



రాయపూడికి చెందిన ఓ రైతు రాజధానికి 60 సెంట్ల పొలం ఇచ్చాడు. ఆయనకు ప్రభుత్వం నుంచి రిటర్నబుల్ ప్లాటు వచ్చింది. వైసీపీ హయాంలో కౌలు రాకపోవడంతో అప్పు చేయాల్సి వచ్చింది. బ్యాంకులు ప్లాటుపై లోను ఇవ్వకపోడంతో ప్రైవేటుగా అధిక వడ్డీకి అప్పు తీసుకున్నాడు. ఫైనాన్సర్ తనఖాకు ఒప్పుకోకపోవడంతో సేల్ డీడ్ రూపంలో రిజిస్టర్ చేశాడు. ఆ అప్పు తీర్చలేక ప్లాటు పోగొట్టుకున్నాడు. వెలగపూడికి చెందిన ఒక రైతు గత ఐదేళ్లు కౌలు అందక అప్పులపాలయ్యాడు. పొలాలు రాజధానికి ఇవ్వడంతో వ్యవసాయ రుణాలు రాలేదు. రిటర్నబుల్ ప్లాట్లపై బ్యాంకులు అప్పులు ఇవ్వడంలేదు. దీంతో ఆయన కుమార్తె వివాహానికి ప్లాట్లు తనఖా పెట్టి భారీ వడ్డీకి ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పు తీసుకున్నాడు. వడ్డీల భారం తడిసి మోపెడవడంతో తన ప్లాట్లు అమ్మేసుకుని అప్పు తీర్చాల్సి వచ్చింది. రాజధానికి భూములివ్వడంతో రైతు తన పరపతిని కోల్పోయాడు. ఎక్కడా అప్పు పుట్టడం లేదు. చేతిలో భూమి లేదని బ్యాంకులు అప్పులివ్వడం లేదు. వ్యవసాయ పరపతి సంఘాలూ రుణాలివ్వడం లేదు. రాజధానికి భూములు త్యాగం చేసిన రైతులకు దక్కిన ప్రతిఫలం ఇది...! రాజధాని కోసం భూమిలిచ్చే సమయంలో రైతు ఊహకు కూడా రాని ఈ పరపతి అంశం ఇప్పుడు వారి పాలిట శాపంగా మారింది. రుణ పరపతి కోల్పోవడం ఒక ఎత్తయితే.. ప్రైవేటు ఫైనాన్సర్ల చేతిలో పడి సర్వస్వం కోల్పోవడం మరొక ఎత్తు. రైతుల్లో అనేక మంది ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లు కూడా కోల్పోయి నిరాశ్రయులుగా మారుతుండడం విషాదకరం.

### వైసీపీ ప్రభుత్వ వైఖరితోనే చిక్కులు

గత వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా రాజధాని నిర్మాణాన్ని ఆపేసింది. రైతులకు కౌలు ఇవ్వకుండా ఆడుకుంది. చేతిలో పనిలేక, కౌలు అందక రాజధాని రైతులు అప్పులపాలయ్యారు. పిల్లల చదువులు, శుభకార్యాలకు అప్పులు చేయాల్సి వచ్చింది. గతంలో పొలాలపై వ్యవసాయ రుణాలు వచ్చేవి. లేదంటే పొలాలు బ్యాంకుల్లో తనఖా పెట్టి తక్కువ వడ్డీకి రుణాలు తెచ్చుకునేవారు. ఆ అవకాశం లేకపోవడంతో ప్రైవేటు ఫైనాన్సర్లపై ఆధారపడాల్సి వచ్చింది.

### సేల్ డీడ్లతో బలైన అన్నదాత

ప్రభుత్వం ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లపై రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ససేమిరా అనడంతో రైతులు ప్రైవేటు ఫైనాన్సర్లపై ఆధారపడుతున్నారు. అయితే వారు ప్లాట్లను తనఖా పెట్టుకోవడం కాకుండా, రైతులు తమకు ప్లాట్లు అమ్మినట్లు సేల్‌డీడ్లు రాయించుకొని, రిజిస్టర్ చేయించుకున్నారు. అధిక వడ్డీలతోపాటు, ఈ ఖర్చులు కూడా రైతులే భరించాల్సి వచ్చింది. వడ్డీలు, చక్రవడ్డీలతో భారంగా మారిన అప్పులు తీర్చలేక అనేక మంది ప్లాట్లు కోల్పోయారు. ఎవరైనా అప్పు తీర్చినా మళ్లీ తనపేర ప్లాటు రిజిస్టర్ చేయించుకోవడానికి అయ్యే ఖర్చును ఆ రైతే పెట్టుకోవాల్సి వస్తోంది. ఇలా రెండు సార్ల రిజిస్ట్రేషన్ ఖర్చులు రైతులే భరించాల్సి వస్తోంది. రైతుల అప్పులను ఆసరా చేసుకుని ప్లాట్ల రేట్లను కూడా భారీగా తగ్గించి కొంటున్నారు. ప్రస్తుతం గజం రూ.60, 70 వేలు ఉన్న ప్లాట్ల ధరలను రూ.15 నుంచి 20 వేలు తగ్గిస్తున్నారు. ఈ పరిస్థితి నుంచి రైతులను రక్షించాల్సిన బాధ్యత సీఆర్డీఏ, రాష్ట్ర ప్రభుత్వం పైనే ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చి 8 నెలలు కావస్తున్నా ఇప్పటికీ ఆ దిశగా అడుగులు పడకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.

### ప్లాట్ల రేట్లు తగ్గించేస్తున్నారు

'రైతుల నుంచి చౌకగా ప్లాట్లు కాజేస్తున్నారు. అప్పులున్నవాళ్లు అమ్ముకోక తప్పదన్న ఉద్దేశంతో గజానికి రూ.15, 20 వేలు తక్కువకు అడుగుతున్నారు. ప్రభుత్వం రుణ పరపతి కల్పిస్తే, బ్యాంకులు రుణాలిస్తే ఈ బాధ ఉండదు.'

**- షేక్ సైదులు, తుళ్లూరు**

### తనఖా పెట్టుకుని రుణాలు ఇవ్వాలి

'గోల్డ్ లోన్ ఇచ్చినట్టుగా ప్లాట్ల మీద కూడా రుణం ఇవ్వమని అడిగాం. బ్యాంకులు కుదరదని చెప్తున్నాయి. ప్రభుత్వం చొరవ తీసుకొని బ్యాంకర్ల నుంచి రుణాలు ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాం.'

**- లంకా సుధాకర్, జేపీసీ, వెంకటపాలెం**

### అప్పులపాలై చనిపోతున్నారు

'వైసీపీ ఐదేళ్ల పాలనలో కౌలు ఇవ్వకపోవడంతో రైతులు అప్పులపాలై, మనోవ్యధతో అనారోగ్యానికి గురై చనిపోతున్నారు. చాలా మంది ఉపాధి లేక వలస పోయారు. ప్లాట్లు పెట్టుకుని రుణాలు ఇవ్వమంటే బ్యాంకర్లు కుదరదని చెబుతున్నారు.'

**- కాటా అప్పారావు, అమరావతి రైతు జేపీసీ**

### ఫైనాన్సర్ల చేతిలో రైతు బలి

'అప్పులు దొరక్క రైతులు ఫైనాన్సర్ల మీద ఆధారపడుతున్నారు. వారి వద్ద అధిక వడ్డీకి అప్పులు తీసుకుని, అవి తీర్చలేక ప్లాట్లు కూడా వదిలేసుకుంటున్నారు. అప్పు ఎలాగూ తీర్చలేరన్న ఉద్దేశంతో ఫైనాన్సర్లు ముందుగానే సేల్‌డీడ్ రాయించుకుని సులభంగా రైతుల భూములు కాజేస్తున్నారు. ఇది ఆగాలంటే ప్రభుత్వం గతంలోలా సొసైటీల ద్వారా రుణ పరపతి కల్పించి, తక్కువ వడ్డీకి రైతులకు రుణాలు ఇవ్వాలి.

**- ఇడుపులపాటి సీతారామయ్య, వెలగపూడి**

### అప్పు పుట్టడం లేదు

'జగన్ ప్రభుత్వంలో కౌలు ఆపేయడంతో అప్పులపాలైపోయాం. పిల్లల చదువులకు, శుభకార్యాలకు కూడా రూపాయి లేక నరకం చూస్తున్నాం. బ్యాంకులు కూడా అప్పులు ఇవ్వకపోవడంతో బయట అప్పులు తెచ్చాం. అవి తీర్చలేక ప్లాట్లు కోల్పోయి నిలువ నీడలేని స్థితికి వస్తున్నాం.'

# నాడు ఏపీ, నేడు ఢిల్లీ ఫలితాలే నిదర్శనం

అమరావతి, : అవినీతిపరులైన నాయకులు ఎల్లకాలం ప్రజలను మభ్యపెట్టలేరని... మొన్న ఏపీ, నేడు ఢిల్లీ ఓటర్లు ఈ విషయాన్ని రుజువు చేశారని సీఎం చంద్రబాబువ్యాఖ్యానించారు. ఏపీ, ఢిల్లీ మధ్య చాలా సారూప్యతలు ఉన్నాయన్నారు. శనివారం ఉండవల్లిలోని తన నివాసంలో ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై ఆయన మాట్లాడారు. 'సంక్షేమం పేరిట బటన్ నొక్కి ప్రజలను మోసం చేశారు. దీనిపై ప్రశ్నిస్తే సామాజిక మాధ్యమాల ద్వారా దుమ్మెత్తి పోయడం, వ్యక్తిగత దూషణలు చేయడం, అరెస్టులు చేయడం, గర్వంతో నోటికొచ్చినట్లు మాట్లాడటం చేశారు. ఇలాంటి రాజకీయ కాలుష్యాన్ని ప్రజలు ఎక్కువ కాలం భరించలేక ఓటుతో బుద్ధి చెప్పారు. ఢిల్లీలోనూ అద్భుతమైన విద్యా వ్యవస్థను తీసుకొచ్చామని చెబుతూ ఉన్నత విద్యను నాశనం చేశారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఊసే మరిచిపోయారు. ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించలేకపోయారు. ఢిల్లీని చెత్త నగరంగా మార్చేశారు. వాయు కాలుష్యానికి చిరునామాగా చేశారు. అందుకే ఢిల్లీ మోడల్ పూర్తిగా విఫల నమూనా అని చెబుతా. పంజాబ్‌లోనూ ఢిల్లీలాంటి పరిస్థితే ఏర్పడింది. ఒకప్పుడు దేశానికి కావాల్సిన సైన్యాన్ని, ఆహారాన్ని సమకూర్చే పంజాబ్ ఇప్పుడు డ్రగ్స్ కేంద్రంగా మారిపోయింది. పంజాబ్ నుంచి రోజూ ఓ రైలు నిండా ప్రజలు క్యాన్సర్ ట్రీట్‌మెంట్ కోసం ఢిల్లీకి వచ్చే పరిస్థితిని అక్కడి పాలకులు తీసుకొచ్చారు. ఢిల్లీ, పంజాబ్‌ల్లో విధ్వంసానికి సమయం పడితే, ఏపీలో ఐదేళ్లలోనే విధ్వంసాన్ని సృష్టించారు. ఏపీలో నాయకులు గర్వంతో నోటికి వచ్చింది మాట్లాడేవారు. అలాంటి వారి పరిస్థితి ఇప్పుడు ఏమైందో చూస్తున్నాం' అని పేర్కొన్నారు.

ప్యాలెస్‌ల్లోకి వెళ్లకుండానే...

'మద్యం ద్వారా అవినీతి చేసి ఆదాయాన్ని సమకూర్చుకోవాలని చూసిన కుటుంబాలేవీ బాగుపడిన దాఖలాల్లేవు. అది పాపిష్టి సొమ్ము. టీడీపీ హయాంలో ప్రజల ఆరోగ్యం దెబ్బతినకూడదని ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కాహాల్ ఇచ్చే వాళ్లం. కానీ వైసీపీ హయాంలో డబ్బుల కోసం రా లిక్కర్ అమ్మి ప్రజల ప్రాణాలతో ఆడుకున్నారు. ఢిల్లీలోనూ లిక్కర్ స్కాం చేసిన వాళ్లు ఓటమి పాలయ్యారు. విశాఖ రుషికొండను పవిత్ర ప్రదేశంగా చూస్తారు. దేవతలు ధ్యానం చేసిన అలాంటి ప్రదేశంలో ప్యాలెస్ కట్టుకోవాలన్న ఆలోచన చేసిన నాయకులు, ఢిల్లీలో శీష్‌మహల్ అనే విలాసవంతమైన ప్యాలెస్ కట్టిన నాయకులు ఇప్పుడు ఓటమి పాలయ్యారు. రెండుచోట్లా ఇద్దరు నాయకులు ప్యాలెసల్లోకి పోకుండానే అధికారాన్ని కోల్పోయారు. రూ.10 లక్షల కోట్లు అప్పు చేసి.. మేం సంక్షేమం ఇచ్చాం, మీరు ఇవ్వలేదని అంటున్నారు. ఓటేసిన పాపానికి కాటేసినవారు, ఇప్పుడు సంక్షేమం పేరుతో గగ్గోలు పెట్టడం దారుణం. అసమర్థులకు ఓటేస్తే విలువైన కాలాన్ని పోగొట్టుకోవడం తప్ప సాధించేది ఏమీ ఉండదు. సంపద సృష్టించలేని వారు, ఆదాయం పెంచలేని వ్యక్తులు బటన్ నొక్కుడు పేరుతో డబ్బులు పంచడానికి అనర్హులు. ఆదాయం పెంచాలి. ప్రజల జీవన ప్రమాణాలను, తలసరి ఆదాయాన్ని పెంచాలి. అప్పుడు సంక్షేమం ఇవ్వాలి' అని చంద్రబాబు పేర్కొన్నారు.

డబుల్ ఇంజిన్ సర్కారుతో అభివృద్ధి

'చరిత్రలో ఒకప్పుడు తీసుకున్న నిర్ణయాల ప్రభావంతో ఇప్పుడు ఎలాంటి ఫలితాలు వచ్చాయి, ఈ రోజు తీసుకున్న నిర్ణయాల ప్రభావం భవిష్యత్తు ఎలా ఉంటుంది అన్న ఆలోచన చేసినవాడే సరైన నాయకుడు. ఏపీలో 2047కి 42వేల డాలర్ల తలసరి ఆదాయం తీసుకురావాలన్నది లక్ష్యం. ఇది సాకారం కావాలంటే 15% వృద్ధి రేటు ఉండాలి. 2014-19లో వృద్ధి రేటు 13.5% ఉండేది. వైసీపీ హయాంలో 10 శాతానికి పడిపోయింది. దీనివల్ల రాష్ట్రం వెనుకబడిపోయింది. మోదీ నాయకత్వంలో 2047 నాటికి దేశం నంబర్ వన్‌గా నిలుస్తుంది. అప్పటికి ఏపీని నం.1 చేయాలన్నది నా ఆలోచన. రాష్ట్రంలో, దేశంలో ఒకే ప్రభుత్వం ఉంటే డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి వేగవంతంగా ఉంటుంది' అని చంద్రబాబు స్పష్టం చేశారు.


జగన్ వ్యాఖ్యలకు కౌంటర్


జగన్ 2.0తో వస్తానన్న వ్యాఖ్యలపై విలేకరుల ప్రశ్నకు చంద్రబాబు స్పందిస్తూ.. గర్వంతో మాట్లాడే వ్యక్తులతో రాజకీయాలు చేయాలంటే బాధవేస్తుందన్నారు. సభలో సీఎంకు ఇచ్చే సమయం తనకు ఇస్తే అసెంబ్లీకి వస్తానన్న జగన్ వ్యాఖ్యలపై విలేకరుల ప్రశ్నకు స్పందించారు. 'ప్రజలు ఆయనకు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. నేనెలా ఇస్తాను?

## ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించింది-మంత్రి నియోజకవర్గ హరీష్ బాబు

### ఢిల్లీలో బిజెపి ఘన విజయం సాధించడంతో ధర్మవరంలో సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు.

ధర్మవరం ) : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని పీఆర్టీ సర్కిల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు సంతోషం వ్యక్తం చేసి సంబరాలు చేసుకున్నారు. ఢిల్లీలో బీజేపీ ఘన విజయం సాధించడంతో, స్థానిక బీజేపీ నేతలు మరియు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సంతోషంగా స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, "ఢిల్లీలో 27 సంవత్సరాల తర్వాత బీజేపీ విజయం సాధించింది. ఇది ప్రజల ఆశీర్వాదంతో సాధ్యమైంది. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో, నేడు ఢిల్లీలో కాషాయ జెండా ఎగురవేశాం. కాలుష్యంతో నిండిపోయిన ఢిల్లీ యొక్క మహా నగరానికి ఈరోజు కాలుష్యం నుండి విముక్తి కలిగేలాగా ఢిల్లీ ప్రజలు ఇచ్చినటువంటి తీర్పుని భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తోందన్నారు. ఈ విజయం, ప్రతి ఒక్క భారతీయుడికీ గర్వించదగిన విషయంగా నిలిచింది" అని తెలిపారు. ఈ విజయం భారతదేశంలో రాజకీయ దృక్పథాన్ని మరింత పటిష్టం చేసి, దేశ ప్రజల సంక్షేమం కోసం బీజేపీ నిరంతరంగా పనిచేస్తుందని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు సాకే చంద్ర, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, శ్యామ్ రావు, ఎర్రజోడు లోకేష్, జింక రామాంజనేయులు, సాకే ఓబులేసు, కృష్ణాపురం జమీర్, బోయ పెద్ద లింగమయ్య, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కేశఖండన కార్యక్రమంకు హాజరైన యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి .


నంద్యాల జిల్లా బేతంచర్ల : బేతంచర్ల మండలంలోని ఆర్.ఎస్.రంగాపురం శివారులో వెలసిన శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి క్షేత్రం నందు యాళ్లనాగిరెడ్డి





కూతురి కొడుకు కేశఖండన కార్యక్రమంకు హాజరైన తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి . అదేవిధంగా స్వామి వారిని దర్శించుకున్నారు.

## కర్ణాటక డీజిల్ అమ్మేవారిపై చర్యలు తీసుకోండి పెట్రోల్ బంకుల యాజమాన్యం



పామిడి :పామిడి మండల వ్యాప్తంగా దొంగ తనంగా కర్ణాటక డీజల్ విక్రయాలు జోరుగా సాగుతున్నాయని,వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకొని అరికట్టాలని పామిడి సిఐ యుగంధర్ కు శనివారం పెట్రోల్ బంకుల యజమానులు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని పెట్రోల్ బంకులకు అనుమతులను,పర్మిషన్లతో కొన్ని సంవత్సరాల నుండి మండల పరిధిలోని పెట్రోల్ బంకులను నిర్వహిస్తున్నామని,కానీ మండలంలో కొన్ని నెలలుగా పలుచోట్ల కర్ణాటక డీజిల్ ను విక్రయిస్తున్నారని, చట్టం వ్యతిరేకమైన ఈమాపియా దారులపైన చట్టరీత్యా చర్యలు తీసుకొని అరికట్టాలన్నారు.వీరి వల్ల ప్రభుత్వానికి, అనుమతులు, పర్మిషన్లతో నడుస్తున్న పెట్రోల్ బంకుల యజమానులకు తీరని నష్టం వస్తుందని తెలియజేశారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com